


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 02-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 253 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నాలుగేళ్ల పాలనపై సీఎం బాబు

# నవ నిర్మాణ దీక్ష

**ఏడు రోజుల దీక్ష.. చివరిరోజు మహా సంకల్పం..**



అమరావతి: టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. నాలుగేళ్ల పాలనపై ప్రజల్లో 76% సంతృప్తి ఉందని, నవ నిర్మాణ దీక్షలతో దానిని మరో 5% పెంచాలని, ప్రజల్లో ప్రభుత్వం పట్ల సంతృప్తి 80% చేరుకోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. శనివారం నిర్వహించే నవ నిర్మాణ దీక్షపై చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడు రోజులు దీక్షలను విజయవంతం చేయా లని, చివరిరోజు మహా సంకల్పం చేయాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికార బృందం ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. కేంద్రం తోడ్పాటు లేకున్నా నాలుగేళ్లలో ఎంతో చేశాం. మన వనరులతో అభివృద్ధి చేస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం పోరాడుతున్నాం. మనది వేడుకలు చేసుకునే విభజన కాదు. విభజన వల్ల రాష్ట్రం 20ఏళ్లు వెనక్కి పోయింది. కేంద్రం సహకారం లేకున్నా సమష్టి కృషితో అభివృద్ధి

తరువాయి 2లో

# చేపల వేటకు బ్రేక్!

**ఆకలితో అలమటిస్తున్న గంగపుత్రులు**

**అందని వేట నిషేధ భృతి**

**పూడిమడక తీరంలో నిలిచిపోయిన బోట్లు**



అచ్యుతాపురం : రెక్కాడితేగాని డొక్కాడని గంగపుత్రులు నిత్యం ఆకలితో అలమటిస్తూ బ్రతుకులీడుస్తున్నారు. చేపల వేట నిషేధంతో పూడిమడక మత్స్యకారులు అర్థాకలితో అలమటిస్తున్నారు. విశాఖ జిల్లాలోనే మత్స్యకార గ్రామాలలో పెద్దదైన పూడిమడకలో సుమారు మూడు వేల కుటుంబాలు సముద్రంలో చేపల వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరికి చేపల వేట తప్ప మరొక జీవనాధారం లేదు. ప్రభుత్వం మార్చి 15 నుండి జూన్ 14 వరకు మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని ఆదేశాలు జారీచేసింది. దీంతో మార్చి 15 నుండి పూడిమడక తీరంలో బోట్లన్నీ (తెప్పలన్నీ) నిలిచిపోయాయి. అప్పటి నుండి గంగపుత్రులకు జీవనోపాధి లేక, పూటగడవక భార్యా బిడ్డలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు చేతిలో డబ్బులు లేకపోవడంతో ఆకలితో కాలం గడుపుతున్నారు. చేపల వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇంజన్ బోటుతో వేట కొనసాగించే ప్రతీ మత్స్యకారునికీ నాలుగు వేల రూపాయలు చొప్పున నిషేధ భృతి అందిస్తుంది. అయితే,

తరువాయి 2లో

### భారత్‌లో విదేశీ

# పెట్టుబడులకు ఆహ్వానం

- అమరావతి ప్రస్తావన తెచ్చిన సింగపూర్ ప్రధాని
- సింగపూర్ ప్రధాని, అధ్యక్షులను కలిసిన మోదీ

సింగపూర్: భారత ప్రధాని నరేంద్ర మోదీ సింగపూర్ పర్యటనలో భాగంగా సింగపూర్ ప్రధాన మంత్రి లీ హసీన్ లూంగ్, అధ్యక్షురాలు హలీమా యాకోబ్‌లతో సమావేశమయ్యారు. మోదీకి అక్కడి ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ ఇస్తానాలో ఘన స్వాగతం లభించింది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, ఆవిష్కరణలు, సాంకేతికత తదితర అంశాల గురించి మోదీ సింగపూర్ ప్రధాని లీ లూంగ్‌తో చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలలో సహాయ సహకారాలు అందించే విషయంపైనా మోదీ, లీ మాట్లాడుకున్నారు. యాక్ట్ ఈస్ట్

తరువాయి 2లో

## నిఫా కలకలం.. వైద్యుల పర్యవేక్షణలో 753 మంది

న్యూఢిల్లీ: కేరళలోని కోజికోడ్‌లో ఈనెల 19న నిపా వైరస్‌తో ముగ్గురు మరణించడంతో వెలుగు చూసిన ప్రాణాంతక వైరస్ వ్యాప్తిపై ఆందోళన నెలకొంది. ఇ(డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాలు వెల్లడించాయి. ఈనెల 28 వరకూ కోజికోడ్,ప్పటి వరకూ నిపా వైరస్‌తో 15 మంది మరణిం చారని, ఈ వైరస్ లక్షణాలతో 753 మంది వైద్యుల పర్య వేక్షణలో ఉన్నారని

తరువాయి 2లో



# సత్ఫలితాలిస్తున్న జిల్లా పోలీసుశాఖ చర్యలు

## గత సంవత్సరంతో పోల్చితే 90 తగ్గిన మృతుల సంఖ్య

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూనే, కేసుల నమోదు

## ఓపెన్ డ్రింకింగు, డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులుతోను, జైలు శిక్షలతో మారుతున్న వాహదారుల తీరు



విజయనగరం : జిల్లా ఎస్పీగా బాధ్యతలును జి. పాలరాజు చేపట్టినప్పటికి జిల్లాలో రోడ్డు ప్రమాదాలే ప్రధాన నేరాలుగా ఉన్నట్లుగా గుర్తించి, రోడ్డు ప్రమాదాలలో మృతుల సంఖ్యను గత సంవత్సరం కంటే 100కు తగ్గించాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లుగా తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకుగాను గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ, ఏఏ రహదారులపై, ఏఏ సమయాలలో జరుగుతున్నాయో, ప్రమాదాలకు గల కారణాలను జిల్లా ఎస్పీ విశ్లేషించారు. అంతేకాకుండా, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు ఏఏ రహదారులపై జరుగుతున్నాయో గుర్తించి, ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టారు. ఇంజనీరింగ్, ఎన్‌ఫోర్సుమెంటు, ఇక్విప్‌మెంటు, అవగాహన కల్పించే విధంగా (నాలుగు ఇ.ఇ.ఇ.ఇ.) బృహత్తర ప్రణాళికను జిల్లా ఎస్పీ రూపొందించారు. రహదారులలో అవసరమైతే ఇంజనీరింగ్ మార్పులు తీసుకురావడం, ప్రజలకు, విద్యార్ధులకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడం, ప్రమాదాల నివారించేందుకు అవసరమైనచోట ఇక్విప్‌మెంట్ ఏర్పాటు చెయ్యడం, మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించినవారిపై కేసులు నమోదు చెయ్యడానికి చర్యలు చేపట్టారు. పోలీసుశాఖ చేపట్టిన ఈ చర్యలు రోడ్డు ప్రమాదాలలో మృతుల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు ఎంతగానో సహాయ పడ్డాయి. 2017 సంవత్సరం మే మాసంలో రోడ్డు ప్రమాదాలు 113 నమోదు కాగా, వాటిలో 52మంది మృతి చెందగా, 151మంది గాయపడ్డారు. అదే విధంగా 2018 సంవత్సరం మే మాసంలో రోడ్డు ప్రమాదాలు 92 నమోదు కాగా, వాటిలో 21 మంది మృతి చెందగా, 138మంది గాయపడ్డారు. 2017 జనవరి నుండి మే వరకు 528 రోడ్డు ప్రమాద కేసులు నమోదు కాగా, డాటిలో 180 మంది మృతి చెందగా, 682మంది గాయపడ్డారు. అదే విధంగా 2018 జనవరి నుండి మే వరకు 442 రోడ్డు ప్రమాద కేసులు నమోదు కాగా, వాటిలో 90 మంది మృతి చెందగా, 666 మంది గాయపడ్డారు. 50 శాతం ట్రెండుతో రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్యను గత సంవత్సరం (180 మృతులు) కంటే 90 వరకు తగ్గించి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టినపుడు నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని సాధించారు. రోడ్డు ప్రమాదాలును నివారించేందుకు సత్ఫలితాలిస్తున్న కొన్ని జిల్లా పోలీసు చర్యలు జాతీయ రహదాలపై 10 కిలోమీటర్ల పరిధిలో ఒక్కొక్క హైవే పెట్రోలింగు వాహనాలను పెట్రోలింగ్ నిమిత్తం ఏర్పాటు చేసారు. పెట్రోలింగు వాహనాలలో విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయించారు. పెట్రోలింగు వాహనాలలో పనిచేసే పోలీసు సిబ్బందికి క్షతగాత్రులకు ప్రధమ చికిత్స అందించే విధంగా తిరుమల నర్సింగు హెూం వైద్యాధికారుల సహకారంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈవాహనాలలో ప్రధమ చికిత్స అందించేందుకు అవసరమైన ప్రధమ చికిత్స కిట్‌లను, కృత్రిమ శ్వాస అందించేందుకుగా రెస్పిరేటరీ సిస్టమ్‌ను, మందులు, బేండేజ్‌లను ఏర్పాటు చేసారు. పెట్రోలింగు వాహన సిబ్బంది రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులకు తక్షణ వైద్య చికిత్స అందించేందుకు 108 వాహనాలు గురించి ఎదురు చూడకుండా అవసరమైతే హైవే మొబైలులోని ఆసుపత్రులకు తరలించే విధంగా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే కేసుల ఆధారంగా ఆయా ప్రమాద స్ధలాలలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించారు. ఈ బ్లాక్ స్పాట్‌లకు ఇరువైపుల 100 మీటర్ల దూరంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, వాహనదారులకు హెచ్చరిక సందేశాలను అందిస్తున్నారు. రహదారులపై మలుపులు, బ్రిడ్జిలు వచ్చే ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఆయా పోలీసు స్టేషను పరిధిలలో ఆయా పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలుగా మారుతున్న రహదారుల డొల్లతనన్ని గుర్తించి, వాటిలో అవసరమైన ఇంజనీరింగ్ మార్పులును రోడ్లు, భవనాల అధికారుల సహకారంతో చేపడుతున్నారు. రహదారులపై అవసరమైన చోట స్పీడు బ్రేకర్లును, రేడియం స్టిక్కర్లు, స్టాపర్లును ఏర్పాటు చేస్తున్నారు. మోటారు వాహన చట్టంను అతిక్రమించిన వాహనదారులపై కఠినంగా వ్యవహరించడం, వారికి చట్టంపట్ల, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడం చేపట్టారు. వాహనాలు నడిపే మైనర్లును అదుపులోకి తీసుకొని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్‌లు నిర్వహించడంతోపాటు, రెండోసారి పట్టుబడిన మైనర్లుపై కేసులు నమోదు చేస్తున్నారు. విద్యార్ధులు, వాహనదారులు, ప్రజలుకు రోడ్డు నిబంధనలు పట్ల పోలీసుశాఖ అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే రహదారులపై వాహనాల తనిఖీలను నిరంతరం చేపట్టి, నిబంధనలు అతిక్రమించినవారిపై కేసులు నమోదు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వారికి ఇలా చేయడం వలన జరిగే అనర్ధాలను వివరించి, వారిని ఎడ్యుకేట్ చేస్తున్నారు. అర్ధరాత్రి వాహనాల తనిఖీలు చేపట్టి, వాహనదారులుకు ఫేస్‌వాష్ చేయించడం, వాహనదారులకు నిద్ర మత్తు వదిలించడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుశాఖ చేపడుతుంది. గస్తీ తిరిగే వాహనాలు, పెట్రోలింగు వాహనాలు అన్నింటికి జిపిఎస్‌లను అమర్చి, వారి పనితీరును కూడా సంబంధిత పోలీసు అధికారులు పర్యవేక్షించడం కమ్యూనిటీ పోలీసుల సేవలను ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగించుకోవడం రోడ్డు ప్రమాదాలకు కారణాలుగా మారుతున్న డ్రైవర్లు రెండోసారి ఏక్సిండెంటు చేసినట్లుయితే వారి లైసెన్సును తాత్కాలికంగా లేదా శాశ్వతంగా రద్దు చేయడం ప్రతీ రోజూ స్వయంగా ఎస్పీ రోడ్డు ప్రమాదాలను సమీక్షించడం, చేపట్టిన కార్యక్రమాలు, ఎన్‌ఫోర్సుమెంటు వర్కు గురించి పోలీసు అధికారులను బాధ్యులు చేయడం సత్ఫలితాలిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కలెక్టరు అధ్యక్షతన గల భద్రతా కమిటీ ప్రతీ మాసం క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, గత మాసంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిపై కూడా పోలీసు అధికారులు కేసులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవడం, కోర్టులలో కూడా వారికి జరిమానాకు బదులుగా ఖైదు విధించడంతో వాహనదారులలో మార్పులు వస్తున్నాయి.

# నవనిర్మాణ దీక్షలో తప్పనిసరిగా హాజరవ్వాలి



భీమునిపట్నం : భీమిలి మండల పరిషత్తు కార్యాలయంలో జూన్ 2 నుంచి 8వ తేదీ మధ్యలో 21గ్రామ పంచాయతీ ల్లో ప్రతి ష్టాత్మకంగా జరిగుతుందనీ ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. స్ధానిక ఎమ్డీవో కార్యాలయంలో ఎంపిపి యరబాల కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2 నుంచి 8 వతేదీ వరకూ 21 గ్రామ పంచాయతీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించవలసి ఉన్నందున ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మండల ప్రదేశిక నియోజకవర్గ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఎన్జీవో ఆర్గనైజేషన్ సభ్యులు, గ్రామ స్థాయి సిబ్బంది తప్పనిసరిగా హాజరవ్వాలనీ తెలిపారు.

సిఎం ప్రసంగంను టివిల ద్వారా ఆయా గ్రామ ప్రజలకు చూపించడంలో ముందుండాలనీ తెలిపారు. ఇంకా ఈ సమా వేశంలో జడ్పీటీసీ సరగడ అప్పారావు, మండల సమన్వయాధికారి సి.హెచ్ సుబ్రహ్మణ్యం, ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సమాచారశాఖకు డిజిటల్ కెమెరాలు



విజయనగరం: సమాచార పౌర సంబంధాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం రెండు డిజిటల్ కెమెరాలను సరఫరా చేసింది. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. హరిజవహర్‌లాల్ చేతుల మీదుగా సమాచార శాఖ సిబ్బందికి కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమెరాలను సక్రమంగా వినియోగించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఫొటోలు తీయాలని సూచించారు. అధునాతన కెమెరాలు అందచేసినందున ఎప్పటి ఫొటోలు అప్పుడు వెంట వెంటనే మీడియాకు అందజేయాలని ఆదేశించారు. కెమేరాకు వైఫై సౌలభ్యం ఉన్నందున అవసరమైతే తగు శిక్షణ పొంది ఫొటోలు వెంటనే పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డి.నాగార్జున, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు, ఫొటోగ్రాఫర్లు డి.సత్య నారాయణ, బి.మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఐవిపి

విజయనగరం : జిల్లా కలెక్టర్ డా.హరి జవహర్‌లాల్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న సమస్యలను కలెక్టర్‌కు విన్న వించారు.జిల్లాలో మూతపడిన జూట్‌పరిశ్రమలను తెరపించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశాఖలోని హిందుస్తాన్ జింక్ భూములను

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రైతులకు ఇవ్వాలి

విశాఖపట్నం : తమిళనాడులోని తూత్తుకుడి స్టెరిలైట్ కంపెనీని రాష్ట్ర ప్రభుత్వం శాశ్వతంగా మూసివేస్తున్నట్లు, ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్నట్లు మే 29వ తేదీన తమిళనాడు కేబినేట్ ప్రకటించింది. అదే స్టెరిలైట్ కంపెనీ హిందూస్తాన్ జింక్‌ను కాలుష్యం కారణంగా 2013లో మూసి వేశారు. కార్మికులకు ఇవ్వవలసిన పూర్తి సెటిల్‌మెంట్ కూడా నేటికి చేయలేదు. హిందుస్తాన్ జింక్ పరిశ్రమ చుట్టు వున్న గ్రామాలు మింది, చుక్కవానిపాలెం, ములగాడ, నక్కవానిపాలెం, ఎదురు వానిపాలెం రైతులు ఎకరా రూ.850/-లకు హిందుస్తాన్ జింక్‌లో ఉద్యోగాలు వస్తాయని త్యాగం చేసి భూములిచ్చారు. కాని హిందుస్తాన్ జింక్‌ను స్టెరిలైట్ యాజమాన్యం తీసుకున్న తర్వాత మూసివేయడంతో నిర్వాసిత కార్మికులంతా నడిరోడ్డున పడ్డారు. తమిళనాడులో కాలుష్యం కారణంగా రైతులు స్టెరిలైట్ కంపెనీని మూసివేయాలని అనేక పోరాటాలు జరిపారు. వంద రోజుల నుంచి జరుగుతున్న పోరాటం సందర్భంగా తూత్తుకుడి స్టెరిలైట్ కంపెనీ వద్ద నిరసన ప్రదర్శన జరపాలని మే 22వ తేదీన 50వేల మంది ప్రదర్శన జరిగింది. పోలీసులు ప్రదర్శకులపై అమానుషంగా కాల్పులు జరిపి 12 మందిని దుర్మార్గంగా పొట్టన పెట్టుకున్నారు. మే 23వ తేదీ జరిగిన మరో ఘటనలో మరొకరు మరణించారు. 13 మంది ప్రాణాలు కోల్పోయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మేల్కోని పరిశ్రమను శాశ్వతంగా మూసివేసింది. తమిళనాడు ప్రభుత్వం స్టెరిలైట్ భూములను తీసుకోవాలని నిర్ణయించింది. రైతాంగానికి చెందిన తిరిగి రైతులకు అప్ప గిస్తున్నారు.



సిహెచ్.నరసింగరావు

స్టెరిలైట్ యాజమాన్యం విశాఖ లోని హిందుస్తాన్ జింక్ భూములు 365 ఎకరాలు రియల్ ఏస్టేట్‌గా మార్చి ఎకరా రూ.5 కోట్లకు అమ్ము కోవాలని ప్రయత్నిం చింది. స్థానిక ప్రజలు దీనిపై గత సంవ త్సరం నుంచి నిరసన తెలియ జేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుట్టు చప్పుడు లేకుండా షాపింగ్ మాల్స్‌గా మార్చు కోవడానికి 2018 అంతర్జాతీయ సమ్మిట్‌లో స్టెరిలైట్ యాజ మాన్యంతో ఒప్పందం చేయడం దుర్మార్గం. స్ధానిక ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం కనీసం సంప్రదించలేదు. స్టెరిలైట్ యాజ మాన్యంతో రహస్యంగా ముందుగా మంతనాలు జరుపుకొని సమ్మిట్‌లో ఎం.ఓ.యు చేసిన్నట్లు ప్రకటించింది. రైతాంగం నుంచి తీసుకున్న భూములన్నీ తిరిగి రైతులకు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. జూన్ 3వ తేదీ సాయంత్రం మిందిలో బహిరంగ సభ నిర్వహించి, స్థానికులతో సంప్రదించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తుంది. రైతాంగానికి తిరిగి భూములిచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎం హెచ్చరిస్తున్నది.

## పోలీసులకు కంటి వైద్య పరీక్షలు

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఏఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఆధ్వర్యంలో నర్సీ పట్నం సబ్ డివిజన్ పరిధి లోని పోలీసు సిబ్బందికి కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.సింహాద్రి నాయుడు, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## చేపల వేటకు బ్రేక్!

చేపల వేట నిషేధం విధించి 48 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ సహాయం అందలేదు. మత్స్యకారులు వేరే జీవనోపాధి లేక దుర్భర జీవనం గడుపుతున్నారు. నిషేధ భృతి ఇచ్చినా, కొంతమందికి మాత్రమే అందుతోందని గత సంవత్సరంలో నిషేధ భృతి చాలా మందికి ఇప్పటికీ పరిహారం అందలేదని గంగపుత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సర వేట నిషేధ భృతికోసం ఎన్నిమార్లు అధికారులను కలిసి తమ గోడు విన్నవించుకున్నా ఆధార్ నెంబర్ లింక్ కాలేదని, అకౌంట్ నెంబరు సరిగ్గా లేదంటూ మీనమేషాలు వేస్తున్నారు. దీంతో పరిహారం అందక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంగపుత్రులను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు మత్స్యకారుల ఓటు బ్యాంకు కోసం వారి బ్రతుకు మారస్తామని చెప్పడం ఆ తర్వాత పట్టించుకునే నాధుడే కరువయ్యాడని మత్స్యకారులు వాపోతున్నారు. తీర ప్రాంతంలో మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

## భారత్‌లో విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం

పాలసీలో సింగపూర్ విలువైన వ్యూహాత్మక భాగస్వామి అని, మోదీ, లీ లూంగ్ ఉన్నత స్థాయి చర్చలు జరిపారని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ ట్విటర్ ద్వారా వెల్లడించారు.

లీ లూంగ్, మోదీల సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఇరువురు నేతలు మాట్లాడారు. భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సింగపూర్ ప్రధాన ఆధారంగా ఉందని.. ఇతర దేశాల్లో కూడా సింగపూర్ పెట్టుబడులు ఎక్కువగా పెడుతోందని మోదీ అన్నారు. భారత్ విదేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కూడా సింగపూర్‌పై ఆసక్తి చూపుతోందన్నారు. ఇరు దేశాల మధ్య సుదీర్ఘ నావికా దళ సహకారం ఉందన్నారు. సైబర్ నేరాలు, తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని రూపమాపడానికి ఇరు దేశాల మధ్య సహాయ సహకారాలు ఎక్కువగా ఉండాలన్నారు. ఇరు దేశాల ఎయిర్ ట్రాఫిక్ బాగా పెరుగుతోందని, ఎయిర్ ట్రాఫిక్ ఒప్పందంపై ఇరు దేశాలు పనిచేస్తాయన్నారు.

సింగపూర్ ప్రధాని లీ లూంగ్ మాట్లాడుతూ.. ఇరు దేశాల రక్షణ సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని అన్నారు. లాజిస్టిక్ సహకారంపై ఇరు దేశాల నేవీలు ఒప్పందం కుదుర్చుకున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి నగర ప్రస్తావన తీసుకొచ్చారు. సింగపూర్ కన్సార్టియం ఆధ్వర్యంలో అమరావతి నగర ప్రాజెక్టు పురోగతి చక్కగా ఉందని లీ పేర్కొన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు పెంచుకోవడంతో పాటు పుణెలోని విమానాశ్రయ అభివృద్ధి కోసం ఇటీవల మహారాష్ట్ర-సింగపూర్ సంయుక్త కమిటీని ప్రారంభించామని లీ వెల్లడించారు.

టామీ కోహ్ గతంలో అమెరికా, ఐక్యరాజ్యసమితికి సింగపూర్ రాయబారిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సింగపూర్ నేషనల్ యూనివర్శిటీలో సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ లా గవర్నర్ల బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశ్రీ అందుకోవడం గర్వంగా ఉందని చెప్పారు. ఇండియా-ఆసియాన్ భాగస్వామ్యం 25 సంవత్సరాలు పూర్తిచేసుకోవడం, భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది జనవరిలో సింగపూర్‌కు చెందిన మాజీ దౌత్యవేత్త ప్రొ. టామీకి భారత ప్రధాని నరేంద్ర మోదీ పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ ట్వీట్ చేశారు.

## మన్మోహన్ లాంటి ప్రధాని కావాలి

వ్యాఖ్యలు చేశారు. రూపాయి పతనం దేశీయ పెట్టుబడులపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఓ ఆంగ్ల మీడియా కథనం రాసింది. ఈ కథనాన్ని కేజ్రీవాల్ శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై పరోక్ష విమర్శలకు దిగారు. డా. మన్మోహన్ సింగ్ లాంటి విద్యావంతుడైన ప్రధానిని ప్రజలు కోల్పోయారు. ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రధానిని కోరుకుంటున్నారు. దేశ ప్రధానమంత్రి కచ్చితంగా విద్యావంతుడై ఉండాలి అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ డిగ్రీ నకిలీదంటూ గతంలో కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. తాజాగా మరోసారి ఇదే విషమయై పరోక్షంగా విమర్శించారు.

ఇదిలా ఉండగా, తాజా ట్వీట్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించిన కేజ్రీవాల్.. గతంలో ఆయనను కూడా విమర్శించడం గమనార్హం. 2013లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీపై విమర్శలు చేసిన కేజ్రీ.. అప్పటి ప్రధాని మన్మోహన్‌ను ధృతరాష్ట్రుడితో పోలుస్తూ ట్వీట్లు చేశారు.

## నిఫా కలకలం..

ప్రపంచ ఆరోగ్య సంస్థ మలప్పురం జిల్లాలో 15 మంది నిపా పాజిటివ్ కేసులను గుర్తించినట్టు తెలిపింది. 16 అనుమానిత కేసులను గుర్తించారని, వైద్య సిబ్బంది సహా నిపా లక్షణాలున్న 753 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వీరికి మణిపాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరస్ రీసెర్చ్, పూణేకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సహకారంతో లేబరేటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించింది. కేరళలో ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు కేంద్రం తగిన సహకారం అందిస్తోందని ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా చెప్పారు. తొలి వైద్యనివేదిక అందిన ఐదు గంటల్లోనే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఎయిమ్స్‌ల నుంచి వైద్య బృందాలను పంపామని తెలిపారు. కేరళలో తొలిసారిగా నిపా వైరస్ వెలుగు చూసిందని, భారత్‌లో దీని జాడలు బయటపడటం ఇది మూడవసారి కావడం గమనార్హం. 2007లోనూ భారత్‌లో నిపా కలకలం సృష్టించింది.

## భారమౌతున్న 'బండ'

ఇప్పటికే ప్రజలు గుర్రుగా ఉన్నారు. వాటి ధరలను నియంత్రించడానికి ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు జీవితకాల గరిష్ఠాన్ని తాకాయి. ఇప్పుడు సిలిండర్ ధర కూడా పెంచడంతో మరింత భారం పడనుంది.

## నాలుగేళ్ల పాలనపై సీఎం బాబు నవనిర్మాణ దీక్ష

సాధించాం. వ్యవసాయంలో 17.5% వృద్ధి సాధించాం. రూ.50వేల కోట్ల వ్యయంతో 19 లక్షల ఇళ్ల నిర్మిస్తున్నాం అని చంద్రబాబు చెప్పారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.

పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,ఎఈవో ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా. రాముడు, ఏఈవో వైయస్‌ఆర్. మూర్తి,సూపరింటెండెంట్ గొల్లు. సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పొల్నాటి. లక్ష్మీనారాయణ,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# సత్యదేవుని తొలిపావాంచ వద్ద రోడ్డుకు అడ్డంగా వాహనాల రద్దీ

అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామం సత్యనారాయణ స్వామి వారి తొలిపావంచాల (మెట్ల మార్గం ) వద్ద రోడ్ పై రోజు రోజు కి వాహన దారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. సత్యదేవుని ప్రసాదం కౌంటర్ మెట్ల మార్గాన ఉండడం వలన వాహన దారులు రోడ్ల పై వాహనములు అడ్డంగా నిలిపి సత్యదేవుని ప్రసాదం కొనుగోలు చెయ్యడానికి వెళ్తుంటారు.దీని వలన వెనుక వచ్చే వాహన దారులకు వెళ్ళడానికి దారి లేకపోడంతో కొంతమంది ద్విచక్ర వాహన దారులు రాంగ్ రూట్ లో వెళ్లడం జరుగుతోంది దీని వలన వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఒక పక్క ప్రేవేట్ వాహనాలు మరో పక్క ఆర్టీసీ బస్సులు ఆపడంతో గ్రామస్థులు , వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ ప్రదేశంలో దేవస్థానం సెక్యూరిటీని వేశారు.ఆ సెక్యురిటీ ఉండడం వలన అక్కడ పెద్ద ఉపయోగం లేదని పలు గ్రామస్తులు వాపోవుతున్నారు.

దీనిపై అధికారులు తగిన సెక్యూరిటీని వెయ్యాలని వాహన దారులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### వాడిన కమలం

దేశవ్యాప్తంగా సాగిన ఉపఎన్నికల ఫలితాలు జాతీయ పార్టీల బలహీనతను, ప్రాంతీయ పార్టీల బలాన్ని చాటిచెప్పాయి. జాతీయ పార్టీలతో నిమిత్తం లేకుండా, మిగతా పార్టీలు ఏకతాటిపై నిలిస్తే సత్ఫలితాలిస్తాయని ఉత్తర్రపదేశ్ ప్రయోగం మరోసారి నిరూపించింది. ఉత్తర్రపదేశ్‌లోని కైరానా లోక్‌సభ స్థానానికి, నూర్‌పూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలలో బీజేపీ తన సొంత స్థానాలను కోల్పోయింది. ఈ రెండు స్థానాలలో ప్రతిపక్షాలు ఐక్యంగా బీజేపీపై విజయం సాధించాయి. ఇటీవల జరిగిన గోరఖ్‌పూర్, ఫుల్పూర్ లోక్‌సభ ఉప ఎన్నికలలో ప్రతిపక్షాలు ఐక్యంగా పోటీ చేయడంతో బీజేపీ తన సొంత స్థానాలలో ఓడిపోయింది. అదే స్ఫూర్తితో ఈసారి కూడా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టి బీజేపీకి సవాలు విసిరాయి. కైరానాలో బీజేపీ ఎంపీ హుకుమ్ సింగ్ మరణించడంతో, ఆయన కుమార్తె మృగాంక సింగ్‌ను బీజేపి నిలబెట్టింది. రాష్ట్రీయ లోక్‌దళ్ అభ్యర్థి తబస్సుం హసన్‌కు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ మద్దతు ఇచ్చాయి. కైరానా నియోజకవర్గంలో దాదాపు పదహారు లక్షల మంది ఓటర్లు ఉంటే, అందులో ఐదున్నర లక్షల మంది మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాల వారున్నారు. జాట్ కులస్తులు రెండు లక్షల పైచిలుకు ఉంటారు. రాష్ట్రీయ లోక్‌దళ్ జాట్‌ల ప్రాబల్యంగా గల పార్టీగా చెప్పవచ్చు. ఒక మోస్తరులో జాట్‌లతోపాటు గుజ్జర్, కశ్యప్, సైని కులస్తులను, దళితులలోని ఒక వర్గాన్ని ఆకట్టుకొని విజయం సాధించాలని బీజేపీ అగ్రనాయకత్వం లెక్కలు వేసుకున్నదనే అభిప్రాయం ఉన్నది. కానీ ఈ కులాల లెక్కలకు అతీతంగా ప్రతిపక్షాల విజయ పరంపర కొనసాగింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నందున ఈ ప్రతిపక్షాల ఐక్యతా ప్రయోగంపై ఆసక్తి నెలకొన్నది. దేశవ్యాప్తంగా నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలకు, పది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. వీటితోపాటు కర్ణాటకలో ఇటీవల పోలింగ్ నిలిచిపోయిన ఒక స్థానానికి కూడా ఎన్నిక జరిగింది. కర్ణాటకలో జరిగిన ముక్కోణ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని మినహాయిస్తే, ఉపఎన్నికల ఫలితాలు ఆసక్తిదాయకంగా ఉన్నాయి. బీహార్‌లోని జోకిహత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలో జేడీయూను రాష్ట్రీయ జనతా దళ్ మట్టి కరిపించడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రీయ జనతా దళ్‌తో పొత్తు పెట్టుకొని ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నితీశ్, అనతికాలంలోనే బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. ఈ ఉప ఎన్నికలో జేడీయూ తన స్థానాన్ని కాపాడుకోలేక పోవడంతో ఆర్‌జేడీ కూటమికి నైతిక స్థైర్యం లభించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరుగనున్నందున, అక్కడి ఉప ఎన్నికలు కూడా ఉత్కంఠ రేపాయి. మహారాష్ట్రలోని పాలఘర్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ కాపాడుకోగలిగింది. ఈ స్థానంలో శివసేన అభ్యర్థిపై దాదాపు 30 వేల ఓట్ల మెజారిటీ సాధించింది. కానీ భండారా- గోండియా స్థానాన్ని కాపాడుకోలేక పోయింది. కాంగ్రెస్ మద్దతుతో ఎన్సీపీ విజయం సాధించింది. కాంగ్రెస్- ఎన్సీపీ ఐక్యతా ప్రయోగం విజయవంతమైంది. మహారాష్ట్రలోని పాలస్ కడేగాం అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ కాపాడుకున్న తీరు ఆశ్చర్యకరంగా ఉన్నది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి శివసేన మద్దతు ప్రకటించింది. దీంతో బిత్తరపోయిన బీజేపీ చివరి క్షణంలో తమ అభ్యర్థిని పోటీ పెట్టకుండా ఉపసంహరించుకున్నది. ఈ పరిస్థితికి మిత్ర పక్షమైన శివసేనను నిందించింది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పోలింగ్ జరుగడానికి ముందే ఖరారైంది. జార్ఖండ్‌లో గోమియా, సిల్లి అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ రెండింటినీ జార్ఖండ్ ముక్తి మోర్చా కాపాడుకోగలిగింది. పశ్చిమ బెంగాల్‌లోని మహేష్టల అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ సీపీఎం బలహీనత మరోసారి స్పష్టమైంది. బీజేపీ దాదాపు 42 వేల ఓట్లతో రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ మద్దతు గల సీపీఎం దాదాపు 30 వేల ఓట్లు తెచ్చుకున్నది. 2011 వరకు ఈ స్థానం సీపీఎం కంచుకోట. ఆ తరువాత 2016లో తృణమూల్ వశమైంది. కానీ సీపీఎం గట్టి ప్రత్యర్థిగా కూడా నిలువలేకపోతున్నది. దేశవ్యాప్తంగా ఫలితాలు పరిశీలిస్తే, అక్కడక్కడా కాంగ్రెస్, బీజేపీలు తమ స్థానాలను కాపాడుకున్న ఉదంతాలున్నాయి. కానీ ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపై నిలిస్తే, జాతీయ పార్టీలు కుదేలవుతాయని తాజా ఫలితాలు సూచిస్తున్నాయి. ఈ ఫలితాలు వెలువడిన వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ చేసిన వ్యాఖ్య బీజేపీ మనోగతాన్ని తెలుపుతున్నది. మేం ఈ ఎన్నికల గురించి ముందే చర్చించాం. కానీ శివసేన తన పథకాన్ని మార్చుకున్నది. శివసేనతో పొత్తుకు మేం సిద్ధం. కానీ వారు కూడా సిద్ధపడాలె. మేం ఎప్పుడూ చర్చలకు సిద్ధమే అని ఆయన స్నేహ హస్తం చాపారు.

## ‘సిల్క్’ వస్త్ర ఉత్పత్తుల మేళా... భళా

### సందడి చేసిన హర్షబీడ్



విశాఖపట్నం : హస్తశిల్పి ఆర్టిషన్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో బీచ్‌రోడ్డులో గల వైయంసిఎ కాంప్లెక్స్‌లోని సింఫొని హాలులో ఏర్పాటు చేసిన ‘సిల్క్ ఇండియా ఎక్స్‌పో’ను మాజీ మిస్ ఆంధ్రప్రదేశ్ హర్షబీడ్ ప్రారంభించారు. చీర కట్టు మగువ అందానికి మరింత అందాన్ని ఇస్తుందని, అందమంటే చీరలోనే ఉందని హర్ష బీడ్ అన్నారు. దేశంలోని అనేక నగరాల నుండి చేనేతకారులు విశాఖ నగరంలో ఒకే వేదికలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు మంజునాథ్ మాట్లాడుతూ ఈనెల 10వతేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో చేనేతకారులు, పట్టు సహకారం సంస్థలు, విభిన్న రకాల ఉత్పత్తులు 70కి పైగా స్టాల్స్‌లో ఏర్పాటు చేశామని వివరించారు.

## ముగిసిన బాడ్మింటన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం

### క్రీడాకారులకు సర్టిఫికేట్లు, మెడల్స్ అందజేసిన ఎఆర్ డిఎస్పీ



విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో బాడ్మింటన్ వేసవి ఉచితశిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు డిఎస్పీ ఎ.హనుమంతు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో బాడ్మింటన్ క్రీడాంశంలో వేసవి శిక్షణ శిబిరం సమర్ధ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి చదువును అభ్యసించడంతో పాటు క్రీడలకు కూడా తమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ క్రీడలలో రాణించి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం వలన ఉద్యోగాలలోను, ఉన్నత చదువులు చదవడంలోను క్రీడా కోటాను పొందవచ్చునన్నారు. ఈ శిక్షణ పొందిన విద్యా ర్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడాకారు లుగా రాణించాలని అభిలషించారు. రిజర్వు ఇన్స్‌పెక్టరు శ్రీహరి రావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతూ గతంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన ఎ.అరవింద్, బి.సూర్య కిరణ్ అనే విద్యార్థులు స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందేందుకుగాను ఎంపికయ్యారన్నారు. అంత ర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం నుండి అనేక ప్రోత్సాహకాలు ఉన్నా యన్నారు. వీటిని చక్కగా వినియోగించుకుంటూ ఆసక్తి ఉన్న క్రీడలలో మరింత ఉన్నతంగా రాణించాలని అభిలషించారు. వేసవి శిక్షణ పొందిన విద్యార్థులను అండర్ -10, అండర్-12, అండర్-14, అండర్-16, అండర్-19 గ్రూపులుగా విభజించి మహిళా, పురుష విద్యార్థులకు బాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు మెడల్స్‌ను, సర్టిఫికేట్లును ప్రధానం చేసారు. అంతే కాకుండా, ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొన్న శిక్షణ శిబిరం విద్యార్థులు విశేషంగా రాణించి క్వార్టర్స్ వరకు వెళ్ళిన విద్యార్థులును, శిక్షకుడు, జాతీయ స్థాయి క్రీడాకారుడు జమ్ము త్రినాద్‌ను ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు, ఆర్ఐ, పర్యవేక్షకులు శ్రీహరి రావులు అభినందించారు. ఈ ముగింపు వేడుకల్లో పాల్గొన్న విద్యార్థు లకు మిఠాయిలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్కూలు ఇన్‌చార్జ్ సిహెచ్. కన్నారావు, స్కూలు హెచ్ఎం ఎం.అప్పారావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలి

### ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరి

కొయ్యూరు : ఎంతో సదుద్దేశ్యంతో లక్ష్యం తోనూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఖచ్చితంగా స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో స్థానిక వెలుగు సమావేశ మందిరంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పాల్గన్న ఆమె మాట్లాడుతూ 16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో గద్దెనెక్కిన సిఎం చంద్రబాబు నాయుడు తన శక్తి సామర్థ్యాలతో తెలివి తేటలతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం నిజంగా అభినంద నీయమన్నారు. నాలుగేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అదే విధంగానేటి నుంచి జరిగే నవనిర్మాణ దీక్షలను విజయవంతం చేయాలన్నారు. మంచినీటి కల్పనకు పాడేరు నియోజకవర్గానికి రూ.100 కోట్లు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, జెడ్‌పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దుశ్చరి చిట్టిబాబు, ఎంపిడిఒ ఇమ్మానుయేల్, తహశీల్దార్ రమాదేవి, ఎంఇఒ బోడం నాయుడు, హౌసింగ్ ఎఇ మల్లిఖార్జున్, పిఆర్‌జి బసవేశ్వరరావు,ఆర్‌డబ్ల్యూఎస్‌జేఇ విశ్వతేజ, సిడిపిఒ గౌతమి, ఈఒపిఆర్‌డి వరలక్ష్మి, విద్యుత్‌శాఖ ఎఇ రాజేంద్రప్రసాద్, వ్యవసాయాధికారిణి ఎఇఒలు భారతి, రాజు, వైద్యాధికారులు జీవన్‌సంతోషి,విఘ్నేష్, సాక్షరభారత్ కోఆర్డినేటర్ కృష్ణకుమారి, ఏపిఒ కొండబాబు, ఏపిఎం శంకరరావు, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కవి సమయం

### మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి ‘సలామ్’ చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - బోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ఠ ; తిథి : చవితి రా.1.30; పూర్వాషాడ ఉ.7.03; మ.వ.3.55ల 5.42.

శనివారం 02-06-2018

**మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయ కులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రక టన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవు తాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. **సింహం** : స్త్రీలతో సంభాషించే టపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూల మవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం** :గృహంలో నూతన వస్తువులను అమర్చుకోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధి క్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయు నపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## గ్రామ..గ్రామాన గ్రామ స్వరాజ్ అభియాన్

### కేంద్ర ప్రభుత్వ నీటి అయోగ్ కార్యదర్శి శ్రీప్రదీప్ కుమార్ సిన్హా

విజయనగరం : సమర్ధవంతంగా గ్రామ స్వరాజ్ అభియాన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ నీటి అయోగ్ కార్యదర్శి శ్రీప్రదీప్ కుమార్ సిన్హా అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిరవహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలుచేయాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య వాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌసల్య యోజన, సౌభాగ్య సథకం అమలు చేయాలని సూచించారు.

విద్యార్ధులకు సకాలంలో పుస్త కాల పంపిణీ చేయాలని తెలిపారు. ఉపాద్యాయ పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంత రాయం లేని విద్యుత్తును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి. హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ నీతి అయోగ్ అక్ష్య సాధనకు అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల ఎదురైతే తన దృష్టికి తీసుకు వసేత్తి పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామ స్థాయిలో గ్రామ స్వరాజ్య అభియాన్ లక్ష్యాలను నిర్ధేశించిన సమయానికి పూరిత చేయాలని అన్నారు. జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయిలో గ్రామ స్వరాజ్య అభియాన్ అమలుకు తగిన ప్రణిళిక సిద్ధ చేయాలని తెలిపారు. జి.ఎస్‌ఎ పై ప్రతి వారం అధికారులతో సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పురపాలక సంఘాల వార్డులలో తిరిగిన్పుడు పందుల సంచారం ఎక్కువ జరగటం గుర్తించామని అన్నారు. ముఖ్య ప్రణాధికాధికారి కార్యాలయంలో జి.ఎస్.ఎ ఫోల్డర్ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయలక్ష్మి, జెడ్పీ సి.ఇ.ఓ టి.వేంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం. గరవయ్య, డిప్యూటీ డి.ఎం. అండ్.హెచ్.ఓ డా.సి.పద్మజ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సాధుమఠం భూములకు రక్షణ కల్పించండి

### రామనంద ఆశ్రమ సాధు మఠం గురువు పూర్ణనంద సరస్వతి



విశాఖపట్నం: నగరంలలో వెంకోజీ పాలెం సాధు మఠానికి వున్న 9 ఎకరాల 45 సెంట్ల భూమిని భూకబ్జా దారులు కాజేయడానికి మూడో రహదారిని మఠం భూమి నుండి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఈ మఠం స్థలంను భూ కబ్జాదారుల నుండి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలని జ్ఞానానంద, రామనంద ఆశ్రమ సాధుమఠం గురువు పూర్ణ నంద సరస్వతి కోరారు. వెంకోజీ పాలెంలో వున్న మఠాశ్రమంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు మఠానికి చెందిన భూముల్లో ఒక కర్రల డిపో, భారీ అపార్ట్‌మెంట్‌ను నిర్మించి భూ కబ్జాదారులు అక్రమంగా ఆక్రమిం చారని అన్నారు. దీనిపై హైకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామని అన్నారు. హైకోర్టు గతంలో మఠం ఆస్తులు దేవాదాయశాఖకు చెందినవని, మఠం ఆస్తులను ఆశ్రమ నిర్వాహకులు సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవచ్చునని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ ఆశ్రమ పరిధిలో అనాథ విద్యార్థులకు పాఠశాల, ఒకే దేవాలయం, అనాధలకు, సన్యాసిలకు పునరావాసం కల్పించడం జరిగిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మఠం ఆస్తులు సంరక్షణకు పూర్తి విచారణ చేపట్టి మఠం భూములు పరిరక్షించాలని, సన్యాసిలకు తగిన రక్షణ కల్పించాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆశ్రమ సన్యాస ప్రతినిధులు భారత నంద, రామనంద భారతి, సుదర్శననంద సరస్వతి పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎర్రమ్మనాయుడు వర్ధంతి సభ

గొలుగొండ : కామ్రేడ్ ఎర్రమ్మనాయుడు 5వ వర్ధంతి సభ శుక్రవారం ఏఎల్‌పురంలో ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షులుగా నల్లబెల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఎర్రమ్మనాయుడు స్థూపం వద్ద ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకటరమణ మాట్లాడుతూ ఎర్రమ్మనాయుడు ప్రజల పక్షాన నిలిచి ఎన్నో పోరాటాలు చేశారన్నారు.

పేద ప్రజల సమస్యలపై ఎప్పుడు ఎర్రమ్మనాయుడు ముందుండి పోరాడారన్నార. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రాము నాయుడు, డిసిహెచ్. రాజుబాబు, జి.గురు బాబు, కొయ్యూరు మండల కార్యదర్శి ఇరు వాడ దేముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శివలంక కొండల రావు, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, గొలుగొండ మాజీ ఎంపిపి బివి.రమణ, ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి ఎల్‌వి.రమణలు తదితరులు పాల్గొన్నారు.

# నవనిర్మాణ దీక్షలో ప్రభుత్వ విజయాలను వివరించాలి

## రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: శనివారం నిర్వహించే నవనిర్మాణ దీక్షల్లో ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నవనిర్మాణ దీక్ష మహాసంకల్పం పై నిర్వహించిన సమీక్షా సమావేశ:లో ఆయన మాట్లాడుతూ సంక్షేమ కారక్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో వివిధ రంగాలలో సాధించిన ప్రసగతి, అభివృద్ధి పథకాల అమలు తీరును విశదీకరించాలన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందజేయాలన్నారు. వితంతువులకు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వయోవృద్ధులకు వయస్సు ప్రాతిపదికన మంజూరు చేయాలన్నారు. పింఛన్లు మిగిలినప్పటికీ అనర్హులకు పొరపాటున కూడా మంజూరు చేయరాదన్నారు. ఉదయం గ్రామాల్లో పర్యటించాలని, మధ్యాహ్నం బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల2న తొలి రోజు నవ నిర్మాణ దీక్ష (విభజన చట్టం-అమలు తీరు), 3న నీటి భద్రత-కరవు రహిత రాష్ట్రం (తాగునీరు-సాగునీరు-పారిశ్రామిక నీరు-పోలవరం-ప్రాధాన్య ప్రాజెక్టులు-జల వనరులు), 4న రైతు సంక్షేమం- ఆహార భద్రత (వ్యవసాయ, అనుబంధ రంగాలు-పౌర సరఫరాలు), 5న సంక్షేమం-సాధికారత (వైద్యారోగ్యం, మహిళా, శిశు సంక్షేమం, సమాజ వికాసం, కుటుంబ వికాసం), 6న ఉపాధికల్పన-జ్ఞానభూమి (పారిశ్రామికం, సేవారంగం, మానవ వనరులు, విద్య, నైపుణ్యాభివ అద్ధి), 7న మౌలిక సదుపాయాలు-మెరుగైన జీవనం (అమరావతి, పట్టణాభివ అద్ధి, గ్రామీణాభివద్ధి), 8న సహా సంకల్పం (సుపరిపాలన-అవినీతి రహిత సుపరిపాలన, గ్రామ, రాష్ట్ర స్థాయిలో యాక్షన్ ప్లాన్, ఇ-ప్రగతి, ఐటీ, ఐవోటీ, పౌర సేవలు, సుస్థిరవృద్ధి,విజన్) అనే అంశాలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.సూర్యారావు, పంచాయతీరాజ్ ఈఈ సంపత్‌కుమార్, నర్సీపట్నం తహశీల్దార్ వి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంపిడిఒలు ఉదయశ్రీ, యాదగిరీశ్వరరావు, సువర్ణరాజు, రమణబాబు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించండి దోమలను అరికడదాం - మలేరియాను నివారిద్దాం

- జూన్ 1 నుండి 30 వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు
- ప్రజలు చైతన్యవంతమై- అప్రమత్తతతో ఉంటేనేసాధ్యం
- పరిసరాల పరిశుభ్రతే దోమల నివారణకు సాధనం
- దోమకాటు -ఆరోగ్యానికి చేటు
- దోమలను అరికడదాం - మలేరియాను నివారిద్దాం
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమలను అరికట్టి మలేరియాను నివారించాలని కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. పెద్ద జాలరిపేటలో మలేరియా నివారణ మాసోత్సవాల ర్యాలీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమకాటువలన వచ్చే మలేరియా, డెంగూ, చికెన్ గున్యా వ్యాధులను అరికట్టడానికి దోమవ్యాప్తి, నివారణ మార్గంగా పేర్కొన్నారు. జూన్ 1 నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ప్రజలను చైతన్యవంతం గావించి అప్రమత్తం చేయడం లక్ష్యంగా వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యపడుతుందని అభిలషించారు. ప్రజలు దోమతెరలు వాడాలని కోరారు. అదేవిధంగా ఇంటిలోపల, బయట నీటి నిల్వలు లేకుండా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. జ్వరం వస్తే రోగి రక్తాన్ని పరీక్షించి నిర్ధారించుకోని చికిత్స పొందాలని సూచించారు. మలేరియా వ్యాధి వచ్చినట్లయితే పూర్తి చికిత్స తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇంటి పరిసరాలలో ఖాళీ తొట్టెలు, టైర్లు, పాత డబ్బాలులో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని. నీళ్ళ కుండీలు, ఓవర్‌హెడ్ ట్యాంకులను వారానికొకసారి శుభ్రపరచాలి. మరుగుదొడ్డి వెంటిలేటర్లకు దోమతెరలు కట్టి, వాటి ఉత్పత్తి అరికట్టాలి. మీ ఇంటి పరిసరాలు, కాలువలలో చెత్తా చెదారం వేయకుండా చూసి దోమల ఉత్పత్తిని అరికట్టాలని సూచించారు. ఆరోగ్య పరిసరాలు - ఆరోగ్య విశాఖకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రమేష్, జిల్లా మలేరియా అధికారి వై మణి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, రెండవ జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, ఇ.ఇ వెంకటి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, మలేరియా, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నవనిర్మాణ దీక్షలపై సమావేశం



నర్సీపట్నం: ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే నవనిర్మాణ సమితి కార్యక్రమాలపై మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు కౌన్సిలర్లకు, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పతీ వార్డులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను అప్పగించారు

## - నిరుద్యోగ భృతిపై మాట నిలుపుకున్నాం - అభివృద్ధిచేసి చూపించాం
## - వన్ టౌన్‌లో తెలుగుదేశం సంబరాలు- ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్





విశాఖపట్నం : నిరుద్యోగ భృతి జీవో విడుదల చేసిన సందర్భంగా రాష్ట్రంలో 10 లక్షల మంది నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందుతుందని దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ మందికి నిరుద్యోగ భృతి అందుతోందన్నారు. నిరుద్యోగుల దగ్గరికి వెళ్లి వారిచే దరఖాస్తు రాయించి మరీ వారికి నిరుద్యోగ భృతి అందజేయడం జరుగుతోందని ఆయన వివరించారు. ఆ బాధ్యతను టిడిపి ప్రభుత్వం తీసుకుంటోందని అన్నారు. అడ్డగోలుగా ఆంధ్రాను విభజించడమే కాకుండా అప్పులతో కూడిన ఆంధ్రప్రదేశ్‌ను అప్పగించారని, ఎంతో కష్టపడి అభివృద్ధి చేసి చూపించామని సీఎం చంద్రబాబు విధానాలను వివరించారు. నిరుద్యోగ భృతి జీవో విడుదల సందర్భంగా వన్ టౌన్‌లో ఘనంగా పార్టీ సంబరాలు జరుకొంది. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కొత్తరోడ్డు నుంచి బయలుదేరి పాతపోస్టాఫీసు, పూర్ణామార్కెట్, జగదాంబ జంక్షన్, కలక్టరేట్, జిల్లా పరిషత్, బీచ్ రోడ్డు, సిరిపురం, ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేద్కర్ విగ్రహం కూడలి మీదుగా జివిఎంసి విగ్రహం వరకు కొనసాగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చారామిరెడ్డి, రహింతుల్లా, కొల్లి సింహాచలం, కేదారి లక్ష్మి, బాపు ఆనంద్, రామానంద్, తిత్తి సాయిబలరాం, మైలపల్లి శ్రీను, బుచ్చా శ్రీను, బొట్టా పరదేశియాదవ్, గరికిన ప్రతాప్, గనగళ్ల రాము, రాజు, తాతాజీ, చింతకాయల వాసు, అప్పలరాజు, ఆలేటి వెంకటరావు, వేంకటేశ్వరరెడ్డి, బట్టుపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు పారితోషకం ఇవ్వని పనులు చెప్పవదు

## డిఎం & హెచ్‌ఓకు యూనియన్ వినతి

విశాఖపట్నం: ఆశ వర్కర్స్‌కు పారితోషకం లేని డయేరియా, జింక్‌వ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చెప్పవద్దని, ఆశ వర్కర్స్‌కు వేతనం నిర్ణయించాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎం & హెచ్‌ఓకు శనివారం వినతిపత్రం సమర్పించడం జరిగిందని గౌరవాధ్యక్షురాలు పి. మణి తెలిపారు. ఆశ వర్కర్స్‌కు వేతనం లేదు. పనినిబట్టి పారితోషికం ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దీనితో చాలా తక్కువ ఆదాయంతో ఆశ వర్కర్స్ బ్రతకలేని పరిస్థితి నెలకొనివుందన్నారు. కనీసం ప్రతీ పనికి పారితోషకమైనా చెల్లించాలన్నారు. ఆ పనినిఈ ప్రభుత్వం చేయడం లేదు. పారితోషకం ఇవ్వని పలకరింపు కార్యక్రమాన్ని, ఇప్పుడు డయేరియా, జింక్ మాత్రల పంపిణని చేయమని ఆదేశించింది. ఇలా ఆశ వర్కర్స్‌తో ప్రభుత్వమే వెట్టిచాకిరీ చేయించడం దుర్మార్గమని విమర్శించారు. పైగా రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ రాష్ట్ర ప్రభుత్వ పనులు ఏమి చేయడం లేదు. కాబట్టి వేతనం పెట్టాల్సిన పనిలేదని ప్రకటించారు. అదే రాష్ట్ర ప్రభుత్వం కనీసం టిఎ, డిఎలు కూడా ఇవ్వకుండా పారితోషకాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తోంది. కావున మేము పారితోషకాలు ఇవ్వని పనులు చేయలేమని ఈ లసమావేశం ద్వారా ప్రకటిస్తున్నాం. ప్రభుత్వం ఆశ వర్కర్స్ శ్రమను గుర్తించి వెంటనే వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ గౌరవాధ్యక్షురాలు పి.మణి, యూనియన్ జిల్లా నాయకురాలు వి.మేరీ, కనకదుర్గ, పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీలి బెండపూడిని అభినందించిన మంత్రి గంటా శ్రీనివాసరావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థిని, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ లూయిస్ విల్లి విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ నీలి బెండపూడిని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు అభినందించారు. అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాలను సందర్శించిన సందర్భంలో ఆయన నీలి బెండపూడితో సమావేశమయ్యారు. ఏయూ పూర్వవిద్యార్థిని అమెరికాలో ఉన్నత పదవిని చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విశ్వవిద్యాలయంలో సంయుక్త బోధన, పరిశోధన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు**

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-18-19-WC-3, తేదీ. 28.05.2018

పని పేరు: విశాఖపట్నం కోచింగ్ డిపో వద్ద AP ఎక్స్‌ప్రెస్ యొక్క LHB టైపు ఎ.సి కోచ్‌లలో అమర్చిన RMPUలు కొరకు 3 సంవత్సరాల సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు.

టెండరు విలువ: ₹ 98,21,622/-, బయానా: ₹ 1,96,440/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,000/-, పూర్తి చేయు కాలం: 03 సంవత్సరాలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 02.07.2018న 1330 గంటలు, టెండర్లు తెరచు తేదీ & సమయం: 02.07.2018న 1530 గంటలు

ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.

ఏదైన జారీ చేయబడిన సవరణ కొరకు టెండరు దారులు వెబ్‌సైట్ గమనించవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-117/J/18-19


# ఘనంగా గంటా నూకరాజు పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో గంటా ప్రతినిధి విజయ్ బాబు, భీమిలి డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పల నర్సింహారాజు, భీమిలి ఎం.పి.పి.యరబాల క్రిష్ణవేణి అనీల్ ప్రసాద్, ఆనందపురం ఎంపి.పి చెన్నా వరలక్ష్మి, తెలుగుమహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి,మాజీ ఎంపి.పి.లు గాడు. కటప్పడు, కోరాడ రాజబాబు, పార్టీ నాయుకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పల నర్సింహారాజు మాట్లాడుతూ భీమిలి డివిజన్ ప్రాంతంలో నూకరాజు పార్టీ లో క్రియ శీలకంగా పాత్ర పోషిస్తూ పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డా రని అన్నారు.

గంటా ప్రతినిధి విజయ్ బాబు మాట్లాడుతూ నూకరాజు స్నేహశీలి, సహృదుయుడని పార్టీ కోసమే కాకుండా మత్స్యకారుల కోసం నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయుకులకు, కార్యకర్తలకు పంపిణీ. చేశారు ఇంక ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, భీమిలి మండల టి.డి.పి.పార్టీ అద్యక్షులు డి.ఏ.ఎన్ రాజు,తగరపువలస డివిజన్ పార్టీ అద్యక్షులు కొప్పల.రమేష్,భీమిలి డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు పి.యోగి, భీమిలి నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాసరపు.నాగరాజు, కనకల అప్పలనాయుడు, మైలపల్లి షణ్ముఖరావు, అప్పికొండ. అప్పలనాయుడు,మారోజు సంజీవ్, కొక్కిరి. అప్పన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థుల సందేహాలకు, ప్రశ్నలకు వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు స్వయంగా సమాధానా లు ఇచ్చారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, అకడమిక్ డీన్ ఆచార్య కె.నిరంజన్, దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ప్రకటన**

శ్రీ రబీంద్ర మహంతి వెర్సెస్ శ్రీ కె. గోపాలకృష్ణ మూర్తి (EA No. 220/2011 IN OS No.363/2004) మధ్య అంశమునకు సంబంధించి నోటీసు ఇవ్వటమైనది. మహారాజ శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, విశాఖపట్నం వారి ఉత్తర్వుననుసరించి రూ. 1,27,190/- మొత్తము 6% వార్షిక వడ్డీతో 24.04.2006 నుండి శ్రీ రబీంద్ర మహంతి గారికి చెల్లింపు చేయు తేదీ వరకు శ్రీ కె. గోపాలకృష్ణ మూర్తి, రిటైర్డ్ స్టాక్ వెరిఫైయర్, కన్‌స్ట్రక్షన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం వారి రిటైర్‌మెంట్ ప్రయోజనముల నుండి చెల్లించవలెను. ఇంకను సంబంధిత పార్టీల నుండి ఈ అంశం పై అభ్యంతరములను కోరుచూ శ్రీ R.G.K. మూర్తి చివరగా నివసించిన మరియు అతని శాశ్వత చిరునామా ప్రదేశముల వద్ద వార్తా పత్రికలలో ప్రచురణ చేయవలసినదిగా మహారాజ శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, విశాఖపట్నం వారు ఉత్తర్వులు జారీ చేసినారు.

మహారాజశ్రీ న్యాయస్థానం వారి సూచనలు ప్రకారం, న్యాయస్థానం యొక్కపైన తెలిపిన ఉత్తర్వులు పైన ఆసక్తికల పార్టీల నుండి ఏవైన అభ్యంతరములు ఉన్నచో, ఈ నోటీసు ప్రచురణ యొక్క తేదీ నుండి ఒక నెలలోగా క్రింది చిరునామాకు పంపవలెను. అవి మహారాజ శ్రీ న్యాయ స్థానం ఉత్తర్వులు ప్రకారం పరిష్కరించబడతాయి.

సమాచారం పంపవలసిన చిరునామా: **డిప్యూటీ FA & CAO, (కన్‌స్ట్రక్షన్), ఈస్ట్ కోస్ట్ రైల్వే, DRM వారి ఆఫీసు కాంప్లెక్స్, దొండపర్తి, విశాఖపట్నం-530004, ఆంధ్రప్రదేశ్.**

PR-25/CB/18-19 | డిప్యూటీ FA&CAO (కన్‌స్ట్రక్షన్), విశాఖపట్నం.

31 vsp 05.qxd

## వైయస్సార్ పార్టీ వితరణ



విజయనగరం: స్థానిక 37వ వార్డు ధక్కిని వీధికి చెందిన నిరుపేద గృహిణి శ్రీమతి కంచర్ల అర్జునమ్మ భర్త లేటు రామారావు గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన బుధవారం అగ్ని ప్రమాదానికి గురయ్యింది. ఇంటిలో సామాగ్రి మొత్తం కాలిపోయి, కట్టు బట్ట లతో ఆమె కుటుంబం మిగిలింది.ఈ సంఘటనకు స్పందించి బాధిత కుటుంబానికి 37వ వార్డు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం నాయకులు, కార్యకర్తలు పదకొండువేలు రూపా యలు నగదు, 50 కేజీల బియ్యం,రెండు నెలలకు సరిపడు కిరాణా మరియు చీరలు అందించారు.వార్డు వైసిపి యువజన నాయకులు రౌతు చంటి, ఆకుల శ్రీను, పోతుల చిన్న, నేతేటి అప్పన్నబాబు, రామేశ్వరపు అప్పారావు, ఇంతియాజ్,ఎన్.హరీష్, యం.గణేష్, కే.క్రిష్ణ, కే.రాజు, ఆర్.రంగా, ఎస్.చంటి, పి.రవి, పి.వాసు, ఎస్.హరి కృష్ణ, ఎ.అయ్యప్ప తదితరులు బాధిత కుటుం భానికి సహాయం అందించారు.

## పార్టీల కన్నా అనాధుల ఆకలి తీర్చడమే మిన్న

భీమునిపట్నం : పార్టీ ల కన్నా అనాధుల ఆకలి తీర్చడమే మిన్న అనీ వుయ్ కేర్ యు వెల్ఫేర్ సొసైటీ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వి కేర్ యు కుటుంబ సభ్యులైన నిమ్మాడ శ్రీనివాసరావు పెళ్లిరోజు సందర్భంగా నిడిగట్టు వృద్ధాశ్రమంలో వృద్ధులకు 3 పూటల భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వి కేర్ సభ్యులు ఎలాంటి పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు చేసుకోకుండా అనాధుల ఆకలి తీర్చడంలోనే మాకు నిజమైన సంతోషం,సంతృప్తి లు కలుగుతాయని ఆయన చెప్పారు. పార్టీల కన్నా అనాధుల ఆకలి తీర్చడమే అసలైన తృప్తి ఉంటుందని అందుకే ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజు, అవినాష్,రాంబాబు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 4వ తేదీన భారీ వర్ష సూచన

విజయనగరం: ఈనెల 4వ తేదీన రాష్ట్రంలో తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్ర హెచ్చరికలు జారీ చేసిన నేపధ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. హరిజవహర్ లాల్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 2వ తేదీన ఈదురు గాలులుతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని అన్నారు. జిల్లలో రెవెన్యూ, విపత్తుల నిర్వాహణ శాఖ అధికారలు అప్రమత్తమై ప్రజలకు అవగాహనఅప్రమత్తమై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

వాతావరణ శాఖ హెచ్చరికల నేసధ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు పెట్టరాదని, 24 గంటలూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

# ముందస్తు బెయిల్ తిరస్కారం : డా.సుధాపద్మశ్రీ



- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కూడా కేసు నమోదు కావడంతో పిటిషన్ కొట్టివేత
- డాక్టర్స్ కమిటీ నివేదికలో సుధా పద్మశ్రీ ఛీటింగ్ నిర్ధారణ
- ఉద్యోగ సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా హాస్పటల్ స్థాపన
- సుధా పద్మశ్రీని తక్షణం అరెస్టు చేయాలి
- ఎఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం నుంచి తొలిగించాలి

విశాఖపట్నం : సరోగసీ (అద్దెగర్భాలు) కేసులో ముద్దాయి, పద్మశ్రీ హాస్పిటల్ యజమాని డా.పి. సుధాపద్మశ్రీ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం తిరస్కరించారు. జిల్లాకోర్టులోని ఒకటవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో గురువారం ఆమె తరపున ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జడ్జి పోలీసులకు నోటీసులు ఇచ్చి శుక్రవారానికి వాయిదా వేశారు. శుక్ర వారం పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధా పద్మశ్రీపై ఎఫ్ఐఆర్ 334/2018 కేసులో ఐపిసి 420, 418, 324, 336, 346, రెడ్‌విత్ 34 సెక్షన్‌ల కింద ఛీటింగ్ కేసులతోపాటు ఎస్సీ, ఎస్టీ సవరణ చట్టం 2015 కింద 3(2), 5ఎ సెక్షన్‌లను జతచేయాలని మెమో దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు ఈ కోర్టు పరిధిలోకి రాకపోవటంతో పద్మశ్రీ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. దీంతో ఈ కేసు ఎస్సీ, ఎస్టీ కేసులు విచారించే 11వ ఎడిజె కోర్టుకు బదిలీ అయింది. ఎస్సీ, ఎస్టీ కేసుకు సంబంధించిన సెక్షన్‌లతోబాటు ఛీటింగ్‌కు సంబంధించిన సెక్షన్‌లపై ఈ కోర్టులో విచారణ జరగనున్నది.

డాక్టర్స్ కమిటీ నివేదికలో పద్మశ్రీ ఛీటింగ్ నిర్ధారణ

సరోగసీ కేసులో వేసిన డాక్టర్స్ ప్రత్యేక కమిటీ నివేదికలో డాక్టర్ పి. సుధాపద్మశ్రీ అడ్డంగా దొరికినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దళిత మహిళా బాధితురాలు నాగలక్ష్మి, ఆమె బంధువులు అంగీకారం లేకుండానే ఆమె గర్భంలో రెండు పిండాలు పెట్టారని కమిటీ నివేదిక తెలియజేస్తుంది. కమిటీ దర్యాప్తు నిమిత్తం పద్మశ్రీ హాస్పిటల్‌కు వచ్చినప్పుడు డా. పద్మశ్రీని బాధితురాలు కేషీట్ ఇవ్వాలని కోరగా అం దుకు ఆమె నిరాకరించింది. ఇలా సరోగసీ కేసులు ఎన్ని చేశారో వివరాలు ఇవ్వాలని అడగ్గా అందుకు ఆమె నిరాకరించింది. బాధితురాలు, తులసీరావు దంపతుల మధ్య జరిగిందని చెప్పబడుతున్న ఒప్పంద పత్రంలో బాధితురాలు పేరును నాగలక్ష్మి బదులు నాగమణిగా సంతకం తీసుకున్నారని ఆమె బంధువులు ఎవరి సంతకాలు తీసుకోలేదని ఆమె భర్త చని పోవడం వాస్తవం కాదని, చనిపోయి ఉంటే డెత్ సర్టిఫికేట్ అడగాలి కదా అని ప్రశ్నలకు డా.పద్మశ్రీ నుండి ఎలాంటి సమాధానం లేదు. తులసీరావు దంపతులను కమిటీ విచారించగా తమ దగ్గర పద్మశ్రీ రూ.10లక్షలు అడిగారని ఇప్పటికే రూ.5లక్షలు తీసుకుని ఎలాంటి రశీదు ఇవ్వకుండా ఇప్పుడు ఇలా డాక్టర్ పద్మశ్రీ మోసగించారని వాపోయారు. దీంతో కమిటీ అన్ని విధాల పద్మశ్రీ మోసం చేశారని నిర్ధారణకు వచ్చింది. ఈ విషయాలన్నీ నివేదికలో చోటుచేసుకున్నా యని తెలుస్తోంది. ఇప్పటికే ఆమె మోసాలు బయటపడ్డాయి కాబట్టి తక్షణం ఆమెను అరెస్టు చేయాలి.

డా. సుధాపద్మశ్రీ ఆంధ్రామెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ మరోవైపు పద్మశ్రీ హాస్పటల్‌ను, పద్మశ్రీ ఐవిఆర్ సెంటర్‌ను స్థాపించి వాటికి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. సర్వీస్ నిబంధనల ప్రకారం ఇలా జరగటానికి వీల్లేదు. ప్రభుత్వ డాక్టర్లు కేవలం వేరే హాస్పిటల్‌కు వెళ్లి వైద్యసేవలు అందించడం లేదా క్లీనిక్ ఏర్పాటు చేసుకోవడం మాత్రమే జరగాలి. దీనికి భిన్నంగా సంస్థలను స్థాపించారు కాబట్టి అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులనుంచి ఆమెను తొలిగించాలని డిమాండు చేస్తున్నాం.

# ప్రజల్ని మభ్యపెట్టడానికి మళ్ళీ ముఖ్యమంత్రి పర్యటన

### జిల్లా వైయస్సార్ పార్టీ రాజకీయ వ్యవరాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నవ నిర్మాణ దీక్షలు వట్టి భూటకమని గత నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాలలో ప్రజలను మోసగిస్తున్నారని తెలుగు దేశం పాలన అవినీతికి చిరునామాగా మారిందని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవరాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) ఆరోపించారు. శుక్రవారం స్ధానిక సత్యా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. చంద్రబాబు నాయుడు నాలుగేళ్లు ఎన్.డి.ఏ .ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రత్యేక హెూదాకోసంగాని, విభజన హామీలు కోసం ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకహెూదా సాధన సభలకు వెళ్లే విద్యార్థులు, యువకులు, ప్రజలను జైలుకు పంపుతానని బెదిరించిన ఘటనలు ప్రజలు మర్చి పోలేదన్నారు. ఒక దశలో రాష్ట్రానికి ప్రత్యేకహెూదా అవసరంలేదని ప్యాకేజీ చాలన్న ఆయన నేడు ప్రత్యేకహెూదా నామస్మరణ చేయడం అతనిలోని అవకాశవాద రాజకీయ స్వార్ధాన్ని ప్రతిబింపింప చేస్తుందని పేర్కొన్నారు. జగన్ ప్రత్యేకహెూదా సాధనకు జరిపిన యువభేరి సదస్సులో పాల్గొన్న ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల ప్రొఫెషర్లను సస్పెండ్ చేసి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ శాసన సభ తీర్మానం చేసిన సంగతి, ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోడికి ఆయన ధన్యవాదములు తెలిపిన విషయాలు మరచి పోతే ఎలా అని శ్రీనివాసరావు అన్నారు. జగన్‌కు ప్రజలనుండి లభిస్తున్న ఆదరణ చూచి హెూదా పల్లవిని అందుకున్నారని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో ఆయన ఆరు పర్యాయాలు పర్యటించి బొబ్బిలి తదితర ప్రాంతాలలో జిల్లాకు పలు హామీలు ఇచ్చారని నాలుగేళ్లు గడచినా అవి అమలు జరగలేదని తాజాగా మరోసారి ప్రజలను మోసగించడానికి జిల్లాకు వస్తున్నారన్నారు. నవనిర్మాణ దీక్షల కార్యక్రమంలో నీటిపారుదల, రైతు సంక్షేమం ఉపాధికల్పన సుపరిపాలన అవినీతి రహిత సమాజం వంటి అంశాలు ఆయన ప్రస్తావించడం నవ్వాలో ఏడవాలో తెలియడం లేదన్నారు.జిల్లాలో చంపావతి నది దారుణ పరిస్థితిలో ఉందని, ఇసుక మాఫియా దెబ్బకు నదులులో భూగర్భ జలాలు ఇంకిపోయాయన్నారు. చెరువుల మట్టిని కూడా అవినీతి ఘనులు వదలిపెట్టడం లేదని అన్నారు. ఈ మాఫియా వెనక మంత్రి సుజయకృష్ణరంగారావు ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన రైతు రుణమాఫీ రైతులను మరింత కష్టాలలోకి నెట్టిందని ఆయన అన్నారు. రైతులకు ఎనభై, తొంభై వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయవలసి ఉండగా కేవలం మూడు నాలుగు వేలకోట్లు మాఫీచేసి చేతులు దులుపుకుందని దీనివలన రైతులకు బ్యాంకులు క్రొత్తగా రుణాలు ఇవ్వలేదని , వడ్డీలు పెరిగిపోయి అవస్థల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడ అందడం లేదన్నారు. జిల్లాలో భీమసింగి, ఎన్.సి.ఎస్. చక్కెర కర్మాగారాలు మూతపడే స్థితిలో ఉన్నా ప్రభుత్వం చోద్యం చూస్తుందని, ఎన్.సి.ఎస్ షుగర్స్ చెరకు రైతులకు యాజమాన్యం బకాయి పడ్డ 13 కోట్లు రూపాయలు చెల్లింపులకు మంత్రి సుజయ్ ఎందుకు చొరవ తీసుకోలేదన్నారు. ఉపాధి కల్పన అని గొప్పగా చెప్పుకుంటున్న జిల్లాలో జ్యూటుతో పాటు అనేక పరి శ్రమలు మూతపడినా వాటిని ఎందుకు తెరిపించే ప్రయత్నం చేయరని ప్రశ్నించారు. 25వేల మంది కార్మికులు వారి కుటుంబాలు రోడ్డు పడినా మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, మంత్రి సుజయ్‌లు కనీసం మిల్లుల యాజమాన్యాలతో చర్చలకు ప్రయత్నించారా అని ఆయన నిలదీశారు. మూత పడ్డ పరిశ్రమలు తెరిపించలేదు. క్రొత్త పరిశ్రమలు తీసుకురాలేదని , పరిశ్రమల ఏర్పాటు పేరుతో పేదల భూములు దేశం నేతలు లాక్కుంటు న్నారని ఆయన అన్నారు. జిల్లాలో విద్యారంగం ఎస్సీ ఎస్టీ లతో పాటు బడుగులకు అందుబాటులో లేకుండా పోయి ప్రైవేటు పరం కావడం పట్ల ఆయన అందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో గల మహారాజా కళాశాలలో విద్యార్థులకు సీట్లు దొరకడం లేదన్నారు. ఇక పేదలు ఎస్సీ,ఎస్టీలు ఎలా విద్యా భివృద్ధిని సాధిస్తారని శ్రీనివాసరావు నిలదీశారు. పేదలకు 25వేలు గృహాలు మంజూరు చేశామని ప్రభుత్వం ప్రకటించి నప్పటికి ఈ నాలుగేళ్లలో కనీసం వెయ్యి ఇళ్లు కూడా ప్రారంభించ లేదని శ్రీనివాసరావు తెలిపారు.ముఖ్యమంత్రి జిల్లాకు ప్రకటించిన ప్రభుత్వ వైద్యకళాశాల, భోగాపురం విమానాశ్రయం వంటి హామీలు గాలిలో కలిసి పోయాయని రేపు జిల్లాకు వచ్చిన చంద్రబాబు మరెన్ని హామీలు ఇస్తారో చూడాలని ఆయన అన్నారు. నాలుగేళ్ల క్రితం నాటి మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో మంజూరై బొబ్బిలి రోడ్లు విస్తరణ పనులు ఇప్పటికి పూర్తికాలేదంటే మంత్రి సుజయ్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసామని ప్రకటనలిస్తున్న అధికార పార్టీనేతలు తోటపల్లి పిల్ల కాలువలు ఏర్పాటు పూర్తి చేశారా? తారక రామ తీర్థ సనులు ఎందుకు ముట్టుకోలేదు అని ప్రశ్నించారు.

జంఝావతి కాంట్రాక్టర్లను బెదిరించి అక్రమ వసూలుకు పూనుకున్న అధికార పార్టీనేతలు అక్ర మాలు అన్నీ ఇన్నీ కావని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. అంగన్ వాడీ, షిఫ్ట్ ఆపరేటర్లు, పొరుగు సేవల ఉద్యోగాలు రేట్లు పెట్టి అమ్ముకున్న చరిత్ర తెలుగుదేశానిదని వారు అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అశోక్ గజపతిరాజు జిల్లాకు తీరని అన్యాయం చేశారని మంత్రి సుజయ్ అవినీతికి అండగా ఉంటూ ప్రజలకు ద్రోహం చేశారన్నారు. తెలుగుదేశం సభలు, సమావేశాలు కేవలం ప్రతిపక్ష నాయకులను విమర్శించడానికే తప్ప ప్రజలను ఉద్ధ రించదానికి కాదని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయ కుమార్, చనమోలు వెంకటరమణ, నెల్లిమర్ల పార్టీ నాయకులు జానా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# విప్రూవ్ 74వ బ్రాంచి ప్రారంభం

విశాఖపట్నం : విశాఖలో విప్రూవ్ 74వ బ్రాంచిని ఆదివారం (జూన్ 3వ తేదీ) ప్రారంభిస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ రాజేష్ ఖన్నా తెలియజేశారు.

డాబాగార్డెన్స్, విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ నగరంలోని రామా టాకీష్ వద్ద తమ 74వ బ్రాంచిని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2006లో ప్రారంభించిన బెంగుళూరు (మొదటి బ్రాంచి) మా సంస్థ ద్వారా 200 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలియజేశారు.

ఇండియా, యుఎస్ఎ, మలేషియా, సింగపూర్, శ్రీలంక తదితర దేశాలలో తమ బ్రాంచీలున్నట్లు అరుణ్ కుమార్ తెలిపారు.

# ఏజెన్సీలో కూంబింగ్ ముమ్మరం



కొయ్యూరుః గత కొంత కాలం క్రితం వరకు మావోయిస్టుల దుశ్చర్యలు, పోలీసుల ప్రతిచర్యలతో అలజడిగా ఉండే ఏజెన్సీ ప్రాంతం ప్రస్తుతం ప్రశాంతంగానే ఉంది. అయితే ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు కూంబింగ్‌కు బయలుదేరి మండలంలో అటవీ ప్రాంతంలో వెళ్లడంతదో ఏం జరుగుతుందోనంటూ అంత పెద్ద ఎత్తున పోలీసులు కూంబింగ్‌కు ఎందుకు బయలుదేరి వెళ్లాల్సి వచ్చిందోనని స్థానికులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గతంలో ఏజెన్సీలో మావోయిస్టుల కార్యకలాపాలు అధికంగా ఉండేవి. వాటిని నిరోధించేందుకు పోలీసులు కూడా ముమ్మర కూంబింగ్ నిర్వహించేవారు.

అయితే ఇటీవల మావోయిస్టు కార్యకలాపాలు తగ్గాయి. దీంతో పోలీసులు కూంబింగ్‌లు తగ్గుముఖంపట్టాయి.

కానీ ఒక్కసారిగా పెద్ద ఎత్తున గురువారం సాయంత్రం పోలీసులు కూంబింగ్‌తో వెళ్లడంతో మళ్లీ అలజడి మొదలైంది.

# డాక్‌సేవకుల వినూత్న నిరసన




నాతవరంః డాక్‌సేవలకు వేతనాలకు సంబంధించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని అఖిలభారత తపాల ఉద్యోగ సంఘాల(జేఎసి) ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళనలో భాగంగా శుక్రవారం నాతవరంలో ఉద్యోగులు నడిరోడ్డుపై మో కాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్ సేవకుల సంఘం మండల అధ్య క్షులు కూనిశెట్టి జోగిరాజు, సెక్రటరీ రమణ మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులోని సానుకూల సిఫారసులను వెంటనే అమలుపర్చాలన్నారు. పది రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత బ్రాంచ్ డాక్‌సేవకులు పాల్గొన్నారు.

# ఫారం పొండ్లతో జలవనరుల సంరక్షణ

రోలుగుంటః ఫారంపాండ్ల నిర్మాణాలతో జలవనరుల సంరక్షించుకోవచ్చని ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఒ కె.సూర్యామణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పథకం మేలు గురించి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంఉందన్నారు. ఒక్కో ఫారంపాండుకు ప్రభుత్వం కొలతల ఆధారంగా రూ.32వేల పైబడి ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. దీనిలో భూమిని బట్టి ఈనరు ఊరి చిన్న పాటి చెరువుగా ఉపయోగవపడుతుందన్నారు.

# వెలగని వీధిదీపాలు

రావికమతంః మండలంలోని దొండపూడి ఎగువ రామాలయం వీధి సహా పలు వీధుల్లో ఎల్ఈడి విద్యుత్ వీధిదీపాలు వెలగడం లేదు. గడిచిన రెండు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామంలో గతేడాది నవంబరులో అన్ని వీధుల్లోనూ 100కు పైగా ఎల్ఈడి వీధిదీపాలను అమర్చారు. మీద రామాలయం, కృష్ణాలయం, బిసి కాలనీ, మధ్య వీధుల్లో ఈ దీపాలు వేసిన కొత్తలో కొన్ని వారాల పాటు బాగానే వెలిగాయి. తదుపరి సాంకేతిక లోపం తలెత్తి వెలగడం లేదు. దాదాపుగా రెండు నెలలుగా వీధి దీపాలు వెలగక ఆ నాలుగు వీధులు అంధాకారంలో ముగ్గుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలని ఆయా వీధులకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

# నవనిర్మాణ దీక్షను విజయవంతం చేయాలి

### మండల ప్రత్యేకాధికారి ప్రకాశరావు

యలమంచిలి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నవనిర్మాణ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ప్రకాశరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తహశీల్దార్ అప్పలరాజు, ఎంపిడిఒ సందీప్ పాల్గన్నారు.

## హిందీ నేర్చుకుంటే జాతీయ స్థాయిలో ప్రయోజనాలు



భీమునిపట్నం : హిందీ భాష నేర్చుకుంటే జాతీయ స్థాయిలో అనేక ప్రయోజనాలు ఉంటాయని భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు అన్నారు. స్థానిక గంటా విడిది కార్యాలయంలో ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ .కృష్ణారావు ఆధ్వర్యంలో దక్షిణ హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ పరీక్షల లో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులకు దృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మాతృ భాషతో పాటు, హిందీ కూడా నేర్చుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జి.నరేంద్ర కుమార్,టిడిపి నాయకులు జి.సన్యాసి నాయుడు, పి.యోగి,గిడుతూరి శ్రీనివాసరావు , సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక స్థైర్యం



అచ్యుతాపురం: ధ్యానం చేయడం వలన మానసిక స్థైర్యం పెంపొందించు కోవచ్చునని ఓం శాంతి బ్రహ్మ కుమారి బి.కె.పార్వతి అన్నారు. శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో విజ్ఞాన వేసవి శిబిరంలో పాల్గొని విద్యార్థులకు ధ్యానం యొక్క ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని సరోజని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సంతకంతోకూడిన పట్టాలివ్వాలి

**- గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి డిమాండ్**




పెదగంట్యాడ: గాజువాక హౌస్‌కమిటీకి సంబంధించిన లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ సంతకంతోకూడిన పట్టాలను ఇవ్వాలని గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి డిమాండ్ చేసారు. శుక్రవారం గాజువాక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలసమయంలో అధికారపార్టీ ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు గాజువాక హౌస్‌కమిటీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పుడు షరతులతో కూడిన పట్టాలను ఇవ్వడం దారుణమని విమర్శించారు. ఈ పట్టాల వలన లబ్దిదారులకు రెండేళ్ళవరకు ఎటువంటి ప్రయోజనం లేదని, కనీసం బ్యాంకు ఋణం కూడా రాదని, అలాటప్పుడు పట్టా దేనికి పనికి వస్తుందని ప్రశ్నించారు.

షరతులను తక్షణమే తొలగించి, షరతులు లేని పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. దీనిపై ఈనెల 4న గాజువాక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మర్డపూడి పరదేశి, రెడ్డి జగన్నాథం, పల్లాచినతల్లి, ధర్మాలశ్రీను, షౌకత్‌ఆలీ, పూర్ణానందశర్మ, అండిబోయిన అప్పారావు, గొందేశిరమణారెడ్డి, పిట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్... కొత్తగా నాలుగు జట్లు

దుబాయ్: ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఐతే, ఈసారి ర్యాంకింగ్స్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఎప్పుడూ 12 జట్లతో ర్యాంకింగ్స్ ప్రకటించే ఐసీసీ ఈసారి మరో నాలుగు దేశాలను చేర్చింది. కొత్తగా వచ్చిన ఆ నాలుగు దేశాలు ఏవంటే... స్కాట్లాండ్, యూఏఈ, నేపాల్, నెదర్లాండ్స్. వీటిలో నేపాల్, నెదర్లాండ్స్ జట్లకు ఇంకా ర్యాంకులు ఇవ్వలేదు. నెదర్లాండ్ జట్టుకు 13 రేటింగ్ పాయింట్లు మాత్రమే ఉండగా... నేపాల్ ఖాతాలో ఒక్క రేటింగ్ పాయింట్ కూడా లేదు. ఈ రెండు దేశాలు ర్యాంకింగ్స్ పట్టికలోకి రావాలంటే ఒకో జట్టు మరో నాలుగేసి మ్యాచ్‌లు ఆడాలి. ఆ ఫలితాలను బట్టి ఈ రెండు జట్లకు 15, 16 ర్యాంకులు ఇవ్వనుంది.

గత ఏడాది నిర్వహించిన ఐసీసీ వరల్డ్ క్రికెట్ లీగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీ విజేతగా నెదర్లాండ్స్ నిలవడంతో వన్డే ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకుంది.

## యజమాని ప్రమాదంలో మరణిస్తే

### అతని కుటుంబం రోడ్డునపడుతుంది

### మూడో ఏడాది చంద్రన్న బీమా ప్రారంభం

### ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: ఇంటి పెద్ద హఠాత్తుగా మరణిస్తే ఆ కుటుంబ దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రన్న బీమా మూడో ఏడాది కార్యక్రమాన్ని అమరావతిలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. 2016లో 2.13కోట్ల మందితో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రస్తుతం 2.5కోట్ల మందితో దేశంలోనే అతిపెద్ద బీమా పథకంగా గుర్తింపు పొందింది. రెండేళ్లలో 1.50 లక్షల కుటుంబాలకు రూ.2వేల కోట్ల బీమా చెల్లించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పాదయాత్రలో తాను చూసిన సంఘటనల నుంచే చంద్రన్న బీమా ఆలోచన పుట్టిందని తెలిపారు. లారీ డ్రైవర్లు దూర ప్రాంతాలకు వెళ్లి వారం పది రోజుల వరకు తిరిగిరారు. అలాంటి వారు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం కుప్పకూలిపోతుంది. అందుకే చంద్రన్న బీమా పథకాన్ని వారికీ వర్తింపచేయాలని అనుకున్నాం. దీన్ని మొదట్లో చాలామంది వ్యతిరేకించారు. వాటిని పట్టించుకోకుండా డ్రైవర్లకు బీమాను వర్తింపచేస్తున్నాం. ఓ వ్యక్తి చనిపోయిన తర్వాత 11వ రోజే పరిహారాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తున్నాం.



*మగువలకు కావలసిన అన్ని డిజైన్లతో సరికొత్త వస్త్రశ్రేణితో పునఃప్రారంభించిన మగువ ది బొటెక్‌ను ప్రముఖ ఫిల్మ్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నగరంలోని గురుద్వారా జంక్షన్‌లో ఈ సరికొత్త మగువ ది బొటెక్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగాఉందని అనసూయ తెలిపారు.*

## ఘనంగా స్ప్రింగ్‌బోర్డు స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం




విశాఖపట్నం: కళింగనగర్‌లో ఉన్న స్ప్రింగ్‌బోర్డు స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమ్మర్‌క్యాంప్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ స్కూల్‌లో చిన్నారులకు డాన్సింగ్, పెయింటింగ్, క్రాఫ్టింగ్ వంటివి సమ్మర్ క్యాంపులో నేర్చుకునేందుకు వీలుగా వుంటుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ప్రింగ్‌బోర్డు ఫ్రాంచేజ్ హెడ్ డి.కుమారస్వామి, ఎస్‌కెవి. అప్పారావు, ప్రిన్సిపాల్ జి.వెన్నెల, ఉపాధ్యాయులు బి.పింకి, ఎస్.ప్రశాంతి, ఎం.అరుణ తదితరులు పాల్గొన్నారు.




# అభిమన్యుడు రివ్యూ



ఇటీవల యువ కథానాయకులు ఎంచుకునే కథల నేపథ్యం పూర్తిగా కొత్త పంథాలో సాగుతోంది. ఆరు పాటలు, ఆరు ఫైట్‌లు అంటూ కొలమానం పెట్టుకుని సినిమా తీసే రోజులు ఎప్పుడో పోయాయి. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే సామాజిక సమస్యల ఇతివృత్తంగా వచ్చే కథలకు మరో ఆలోచన లేకుండా పచ్చజెండా ఊపుతున్నారు. తమిళంలో ఇతర కథానాయకులతో పోలిస్తే విశాల్ శైలి కాస్త భిన్నం. ఇటవలే 'డిటెక్టివ్' అంటూ ఓ కొత్త తరహా కథతో ఆకట్టుకున్న ఆయన తాజాగా లక్షల మంది ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సైబర్ మోసాల నేపథ్యంలో తీసిన 'అభిమన్యుడు'తో అభిమానుల ముందుకొచ్చారు. 'ఇరుంబు తిరై'గా తమిళంలో విడుదలై ఘన విజయం సాధించిన ఈ చిత్రం కాస్త ఆలస్యంగా తెలుగులో విడుదలైంది. మరి శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'అభిమన్యుడు' ఎలా ఉన్నాడు? సైబర్‌మోసాలను ఎలా ఎదుర్కొన్నాడు? విశాల్ ఖాతాలో మరో విజయం పడిందా?

కథేంటంటే: విశాల్(కరుణాకర్) మిలటరీ ఆఫీసర్. కోపం ఎక్కువ. తన కళ్ల ముందు అన్యాయం జరుగుతుంటే సహించలేడు. ఆ కోపం కారణంగానే సస్పెండ్ అవుతాడు. కోపాన్ని తగ్గించుకోవడానికి యాంగర్ మేనేజ్‌మెంట్ క్లాస్‌లు తీసుకుంటాడు. ఇందుకోసం సమంత (లతాదేవి) అనే డాక్టర్‌ను కలుస్తాడు. కరుణ కోపానికి కారణం అతని గతమేనని తెలుసుకుంటుంది లత. అందుకే ఎప్పుడో వదిలేసిన ఇంటికి మళ్లీ వెళ్లమని సలహా ఇస్తుంది. దాంతో కరుణ తన ఊరికి వెళ్తాడు. చెల్లెల్ని ప్రేమించిన అబ్బాయికిచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు. అందుకోసం రూ.10లక్షలు అవసరం అవుతాయి. ఊరిలో ఉన్న ఆస్తిని రూ.4లక్షలకు అమ్మి, మరో ఆరు లక్షలు బ్యాంకులో అప్పు తీసుకుంటాడు. ఇక్కడే కథ మలుపు తిరుగుతుంది. బ్యాంకులో పడిన రూ.10లక్షలు సడెన్‌గా మాయం అవుతాయి. ఆ పదిలక్షలు మాయం చేసింది వైట్ డెవిల్(అర్జున్). కరుణ పదిలక్షలు మాత్రమే కాదు. ఇలా కొన్ని వందల, వేల మంది బ్యాంకు అకౌంట్లను హ్యాక్ చేసి ఆ సొమ్మును తన ఖాతాలోకి మార్చుకుంటాడు వైట్ డెవిల్. ఇంతకీ వైట్ డెవిల్ ఎవరు? అతని సామ్రాజ్యాన్ని కరుణ ఎలా నేల మట్టం చేశాడు? అన్నదే కథ

ఎలా ఉందంటే: సినిమా మొత్తం సైబర్ క్రైమ్ నేపథ్యంలో సాగుతుంది. మనం రోజూ పేపర్లో చూస్తున్న విషయాలే ఇవి. మన అకౌంట్‌లో డబ్బులను మన ప్రమేయం లేకుండానే ఎవరో దర్జాగా దొంగిలిస్తున్నారు. ఈ సమస్యను దర్శకుడు కథగా ఎంచుకున్నాడు. దాని మూలాల్లోకి వెళ్లి సైబర్‌క్రైమ్ జరిగే పద్ధతిని చాలా విపులంగా అందరికీ అర్థమయ్యేలా సైబర్‌క్రైమ్ ఏ స్థాయిలో విజృంభిస్తుందో అందరికీ తెలిసేలా చూపించాడు. కథ ప్రారంభమైన కాసేపటికే ఇటీవల విడుదల 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' సినిమాలా అనిపిస్తుంది. ఎందుకంటే రెండు చిత్రాల్లో కథానాయకుల క్యారెక్టర్ ఒకేలా ఉంటుంది. కానీ, కథ నడుస్తున్న కొద్దీ సైబర్‌క్రైమ్ అనే వ్యవహారం జోడించిన తర్వాత 'అభిమన్యుడు' కొత్తదారిలోకి వెళ్తుంది. ఒక పక్క సైబర్‌క్రైమ్, మరోవైపు కరుణ జీవితాన్ని సమాంతరంగా చూపిస్తూ రెండు కథలను ఒక చోట ముడిపెట్టాడు దర్శకుడు.

ఎప్పుడైతే సమస్య తన వరకూ వచ్చిందో దాన్ని ఎదుర్కోవడానికి రంగంలోకి దిగుతాడు కథానాయకుడు. అక్కడి నుంచి కథలో వేగం వస్తుంది. ద్వితీయార్థం మొత్తం హీరో-విలన్ల మధ్య పోరాటమే. బలమైన ప్రతినాయకుడి పాత్రను రాసుకుంటే సన్నివేశాలు ఎంత బాగా వస్తాయో చెప్పడానికి 'అభిమన్యుడు'ని ఒక ఉదాహరణగా చెప్పొచ్చు. కరుణ-వైట్ డెవిల్ మధ్య ఎత్తులు పైఎత్తులు ఆకట్టుకుంటాయి. ఒకసారి వైట్ డెవిల్ గెలిస్తే, మరోసారి కరుణ గెలుస్తాడు. ఆ ప్రయాణంలో డిజిటల్ మోసాలు ఎలా జరుగుతున్నాయి? సైబర్ క్రైమ్ ఎక్కడ మొదలైంది. అనే చాలా విషయాలను చర్చించారు. విజయ్‌మాల్యా, డిజిటల్ ఇండియా, వీటిపై కూడా కొన్ని సెటైర్లు పడ్డాయి. మొత్తానికి జనం ఎదుర్కొంటున్న సమస్యను ఉత్కంఠ రేకెత్తించేలా తెరపై చూపించడంలో దర్శకుడు సఫలీకృతమయ్యాడు.

ఎవరెలా చేశారంటే: విశాల్ తన సహజ నటనతో ఆకట్టుకున్నాడు. అనవసరమైన హీరోయిజాల జోలికి పోకుండా పాత్రకు తగ్గట్టు ఎక్కడ ఏం చేయాలో అదే చేశాడు. ఈ కథకు ఆత్మ వైట్ డెవిల్ పాత్ర. అర్జున్ రాకతో ఈ కథ స్వరూపమే మారిపోతుంది. అతని స్టైలిష్ నటనతో ఈ పాత్రనే కాకుండా కథను కూడా వేరే స్థాయిలోకి తీసుకెళ్లాడు. విశాల్-అర్జున్‌ల మధ్య సాగే సన్నివేశాలు, వాళ్లు వేసుకునే ఎత్తుకు పైఎత్తులే ఈ సినిమాను నిలబెట్టాయి. సమంతది కూడా ప్రాధాన్యం ఉన్న పాత్రే. సమంతలాంటి స్టార్ హీరోయిన్ ఉంది కదాని.. దర్శకుడు డ్యూయెట్ల జోలికి పోలేదు. విశాల్-సమంతల మధ్య ఒకే ఒక పాట తీశాడు. మిగిలిన వాళ్లు అందరూ తమిళ నటీనటులే.

సాంకేతికంగా.. దర్శకుడి ఆలోచన బాగుంది. సైబర్‌క్రైమ్‌ను అందరికీ అర్థమయ్యేలా చెప్పాడు. ద్వితీయార్థంలో అల్లుకున్న స్క్రీన్‌ప్లే ఆకట్టుకుంటుంది. యువన్ సంగీతం ప్రధాన ఆకర్షణ. నేపథ్య సంగీతంతో సన్నివేశాలను బాగా ఎలివేట్ చేయగలిగాడు. జార్జ్ సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది. రుబెన్ ఎడిటింగ్ చాలా షార్ప్‌గా ఉంది. సంభాషణలు అక్కడక్కడా మెరిశాయి. విజయ్‌మాల్యాకు సంబంధించిన డైలాగ్‌లు ఏటీఎం మిషన్‌కు, ఓటింగ్ యంత్రానికి పోలిక చెప్పే డైలాగ్‌లు ప్రేక్షకులను ఆలోచనలో పడేస్తాయి.

## జీఎస్‌టీ వసూళ్లు.. రూ. 94,016కోట్లు

దిల్లీ: మే నెలలో జీఎస్‌టీ వసూళ్లు రూ. 94,016 కోట్లుగా నమోదయ్యాయి. అంతక్రితం నెలతో పోలిస్తే మేలో ఈ వసూళ్లు కాస్త తగ్గాయి. ఏప్రిల్‌లో గరిష్ఠంగా రూ. 1.03 లక్షల కోట్లు జీఎస్‌టీ కింద వసూలైన విషయం తెలిసిందే. గతేడాది జులైలో జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత ఎక్కవ వసూళ్లు రావడం అదే తొలిసారి. తాజా గణాంకాల ప్రకారం.. మే నెలలో జీఎస్‌టీ వసూళ్లు రూ. 94,016కోట్లుగా ఉన్నాయి.

సర్దుబాటు అనంతరం సీజీఎస్‌టీ కింద కేంద్రానికి రూ. 28,797కోట్లు, ఎస్‌జీఎస్‌టీ కింద రాష్ట్రాలకు రూ. 34,020కోట్ల ఆదాయం అందింది.

మే 31 వరకు ఏప్రిల్ నెల రిటర్నులు దాఖలు చేసిన వారి సంఖ్య 62.47లక్షలు.

మార్చి నెల జీఎస్‌టీ పరిహారం కింద మే 29న రాష్ట్రాలకు రూ. 6696కోట్లు విడుదల చేశారు. దీంతో జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన నాటి(జులై, 2017) నుంచి మార్చి, 2018 వరకు రాష్ట్రాలకు అందించిన జీఎస్‌టీ పరిహారం రూ. 47,844కోట్లు.

ఏప్రిల్‌తో పోలిస్తే మే నెలలో జీఎస్టీ వసూళ్లు తగ్గినప్పటికీ.. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన నెలవారీ సగటు జీఎస్‌టీ కంటే ఇది ఎక్కువగానే ఉంది. 2017-2018 ఆర్థిక సంవత్సరంలో నెలవారీ సగటు జీఎస్‌టీ వసూళ్లు రూ. 89,885కోట్లుగా నమోదయ్యాయి.

## అప్పుల ఆంధ్రాలో గడిపేదెలా?

పార్వతీపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధిని కేంద్రీకృతం చేసినట్టే నవ్యాంధ్రలోనూ చేస్తే రాష్ట్రం మూడు ముక్కలయ్యే ప్రమాదం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసిన సందర్భంలో అక్కడకు ఉత్తరాంధ్ర నుంచి ప్రజలు భారీగా వలసలు వెళ్లారని గుర్తు చేశారు. గురువారం సాయంత్రం ఆయన విజయనగరం జిల్లా పార్వతీపురంలో పోరాట యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక సొంత రాష్ట్రంలోనే పరాయివాళ్లయిన పరిస్థితి ప్రజలు ఎదుర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వస్తామంటే ఉద్యోగాల్లేవు. పరిశ్రమల్లేవు. వ్యవసాయానికి నీరు లేదు. కనీసం తోటపల్లి, జంఝావతి ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు కూడా ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవు. కానీ వేరే కార్యక్రమాలకు మాత్రం ఖర్చు చేస్తారు. పెరుగుతోన్న ప్రజలకు ప్రభుత్వాలు, పాలకులు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడం, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం తదితర కార్యక్రమాలను చేపట్టాలి. కానీ, మళ్లీ హైదరాబాద్‌లో చేసిన తప్పే సీఎం చంద్రబాబు ఇక్కడా చేస్తున్నారు. అభివృద్ధి అంటూ అమరావతి, గుంటూరు, విజయవాడ తప్ప మిగతా ప్రాంతాన్నంతటినీ గాలికొదిలేశారు. దీనివల్ల మళ్లీ తెలంగాణ ఉద్యమంలా కళింగాంధ్ర ఉద్యమానికి దారి తీసే పరిస్థితులు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది. అభివృద్ధిని పట్టించుకోకపోతే మేధావుల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారనే భావన తలెత్తితే చాలా ప్రమాదం. స్థానిక నేతలు గానీ, మంత్రులు, ముఖ్యమంత్రి పట్టించుకోకపోతే పట్టించుకోకపోతే ఆంధ్రప్రదేశ్ రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రగా మూడు ముక్కలయ్యే ప్రమాదం ఉంది.

**పెదపెంకిలో ఫైలేరియా పరిశోధన కేంద్రం పెట్టాలి**

రాష్ట్రానికి ఆరోగ్యశాఖ మంత్రి లేరు. బలిజిపేట మండలంలో కూడా ఉద్దానం సమస్యలాంటి తరహా సమస్యే ఉంది. పెదపెంకిలో విపరీతమైన బోధకాలు జబ్బు ఉంది. అక్కడ భయంకరమైన దోమలు. కొన్ని వందల కుటుంబాలు బాధపడుతున్నా నయం చేయని దుస్థితి నెలకొంది. అందువల్ల అక్కడ ఫైలేరియా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలి. కానీ, ఎవరూ పట్టించుకోవట్లేదు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి వారి స్వలాభాలే చూసుకుంటున్నారు.

## హామీలు అమలుచేయక విడిచిపెట్టం

**- కర్ణాటక ముఖ్యమంత్రి కుమార స్వామి**

బెంగళూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వెనక్కు తగ్గుతోందని కర్ణాటక భారతీయ జనతా పార్టీ శాసన సభాపక్ష నేత యడ్యూరప్ప ఆరోపించారు. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి కుమార స్వామి స్పందించారు. రైతు సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్నీ అమలుచేయకుండా విడిచిపెట్టం. రైతుల రుణమాఫీతోనే మా హామీల అమలు మొదలవుతుందని ఇది వరకే చెప్పాను. ప్రభుత్వం నిద్రావస్థలో లేదు. మంత్రివర్గ ఏర్పాటు జరగనప్పటికీ బాగానే పనిచేస్తున్నాం. రుణాలు మాఫీ చేయకుండా తప్పించుకునే వాళ్లమైతే మరో పదిహేను రోజుల గడువు కావాలని రైతులను అడగం కదా!. సంకీర్ణ ప్రభుత్వం కాబట్టి ఇరు పార్టీల సలహాలనూ పరిగణనలోకి తీసుకోవాలి.



## ఆర్ఐఎన్ఎల్ విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇంచార్జ్ సి.ఎం.డిగా పి.రాయ్‌చౌదరి



గాజువాక: ఆర్ఐఎన్ఎల్ విశాఖ స్టీల్‌ప్లాంట్ కు ఇంచార్జ్ సి.యం.డిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉక్కు డైరెక్టర్ (కమర్షియల్) పి.రాయ్ చౌదరి శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇంతవరకు ఉక్కు సి.యం.డిగా కొనసాగిన పి.మధు సూధన్ గురువారం పదవీ విరమణ చేసారు.

ఆయన స్థానంలో ఉక్కు డైరెక్టర్ (కమర్షియల్) పి.రాయ్‌చౌదరి ఇంచార్జ్ సి.యం.డిగా కొనసాగేందుకు ఉక్కుమంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయన కొనసాగుతారు. ఇప్పటికే ఉక్కు సి.యం.డి పోస్టుకు జరిగిన మౌఖిక పరీక్షలలో ఉక్కు డైరెకటర్(ఆపరేషన్స్) పి.కె.రథ్‌ను పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సెలక్షన్ బోర్డు ఎంపిక చేసిన, అధికారిక నియామక ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్న కారణంగా అప్పటివరకు పి.రాయ్‌చౌదరిని ఉక్కు ఇంచార్జ్ సి.యం.డిగా నియమించినట్లు ఉక్కు అధికార వర్గాలు తెలిపాయి.

## నవనిర్మాణ దీక్షయాప్‌లో ప్రతిరోజు అప్‌లోడ్ చేయాలి

### - జిల్లా కలక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : జిల్లాలోని 925 గ్రామ పంచాయతీల్లో జరిగే నవనిర్మాణ దీక్ష కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు సాయంత్రం 8 గంటలలోపుగా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నవనిర్మాణ దీక్ష కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం సాయంత్రం రెవిన్యూ డివిజనల్ అధికారులు, తాహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో ఆయన విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవనిర్మాణ దీక్షా కార్మక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అధికారులు ప్రణాళికా బద్ధంగా కృషిచేయాలని ఆదేశించారు. ఈ నవనిర్మాణ దీక్షా కార్యక్రమం యాప్‌లో సమాచారాన్ని సంబంధిత ఫోటోలతో సహా ప్రతిరోజు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సిన బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. సమాచారాన్ని అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేకంగా టెక్నికల్ పెర్సెన్‌ను నియమించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. జూన్ 2న నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఉదయం 9 గంటలకు విజయవాడ బెంజ్ జంక్షన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ చేస్తారన్నారు. 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలు మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకూ నిర్వహించాలన్నారు. 2 గంటల నుండి 3 వరకు గ్రామాలు, వార్డుల్లో అధికార బృందం పర్యటించాలన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించాలని, 3.15 నుండి 4 గంటల వరకూ ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని ఈ ప్రసంగాన్ని ప్రజలు వీక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఈ గ్రామ సభకు ఆహ్వానించాలన్నారు. చిట్టచివరిగా సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని స్థానిక పాఠశాల విద్యార్థులకు ఈ ప్రదర్శనలో అవకాశ కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో డ్వామా పిడి కళ్యాణ చక్రవర్తి, జివిఎంసి ఎడిసి మూర్తి, ఇన్‌ఛార్జి డిఆర్ఓ సత్తిబాబు, జడ్‌పి ఇన్‌ఛార్జి సిఇఓ రమణమూర్తి, ఎన్ఐసి అధికారి పాషా, డిపిఒ కృష్ణకుమారి తదితరులు ఈ సామవేశంలో పాల్గొన్నారు.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు

### రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయు ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో బిటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సును నిర్వహిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో 60 మందికి ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. కోర్సు వార్షిక ఫీజుగా రూ 76,900గా నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాలు పొందాలని సూచించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న బిటెక్ కోర్సుల వార్షిక ఫీజును 63,400గా నిర్ణయించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. 2018-19 విద్యా సంవత్సరం నుంచి ఈ ఫీజు అమలు చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా రాజకీయ దురంధరుడు

# సబ్బం హరి జన్మదిన వేడుకలు







విశాఖ సిటీ : విశాఖ జిల్లాలో ఉన్నటువంటి రాజకీయనాయకులలో రాజకీయ దురంధరుడుగా పేరుగాంచిన జననాయకుడు, విశాఖ మాజీ మేయర్, అనకాపల్లి మాజీ ఎం.పీ సబ్బం హరి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రేటర్ మహానగరం నుండి అలాగే రూరల్ ప్రాంతం నుండి ఎంతో మంది అభిమానులు తమ నాయకునికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆయన నివాసానికి చేరుకున్నారు.

అభిమానులకు ఎవరి శక్త్యానుసారం వారు తమకు కలగిన పూలు, పండ్లు, గజమాలలతో ఆయనకు అభినందనలు తెలియజేశారు. పలువురు రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా హాజరైనారు. ప్రభుత్వ అధికారులు సైతం శుభాకాంక్షలు తెలియజేశారంటే ప్రజలలో ఆయనకున్న ప్రేమాభిమానాలు తెలుస్తున్నాయి. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్, జివిఎంసి సీఈ దుర్గా ప్రసాద్‌తో పాటు ఎస్ఈలు, డీఈలు, ఏఈలు, జివిఎంసి యూనియన్ నాయకులు ఆనంద్, భాస్కర్ మరియు సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు పిఎల్ఎన్ పట్నాయక్, జియ్యాని శ్రీధర్‌తోపాటు ఆరేటి హేమలత, బులుసు జగదీష్, జ్ఞానప్రకాష్, బోలెం నరసింహమూర్తి, సబ్బంహరి అభిమాన సంఘం నాయకులు నీలి రవి, పూజారి ఉదయకుమార్, సూరా జగన్మోహన్ (జగన్), కమలాకర్, గోవింద రెడ్డి, రాజశేఖర్, పైలా సత్యనారాయణ, రూరల్ ప్రాంతం నుండి చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, అనకాపల్లి, పెందుర్తి తదితర నియోజకవర్గాల నుండి అభిమానులు వేల సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## 2019లో కాంగ్రెస్సే కింగ్‌మేకర్

### ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ది కీలకపాత్ర అంటున్నారు ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి. ‘రాష్ట్రానికి మా పార్టీనే ప్రత్యామ్నాయమనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తాం. ఏపీలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రత్యేక హోదా సహా విభజన హామీలన్నీ నెరవేరతాయనే భావనను వారిలో తీసుకొస్తాం. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్‌ను కూడా మార్చారు. ఆయన సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగుతాం.

పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొని.. పార్టీ బలోపేతంపై మరింత దృష్టి పెడతాం. 2019 ఎన్నికలే మా టార్గెట్.. ఇక రాష్ట్రంలో మా గేమ్ ప్రారంభం కాబోతోంది’ అన్నారు రఘువీరా.

టీడీపీ బీజేపీతో తెగదెంపులు చేసుకున్నామని చెబుతోంది.

మరి బీజేపీ మంత్రి భార్యకు టీటీడీ పాలక మండలి సభ్యత్వం ఎలా ఇచ్చారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ భర్త మహానాడు వేదికపైకి ఎలా అనుమతించారు.

ఇవన్నీ చూస్తే మీరు ఆ పార్టీతో తెగదెంపులు చేసుకున్నారని ప్రజలు ఎలా నమ్ముతారు. నేను కాంగ్రెస్ లోనే కొనసాగుతాను.






## ఐపీఎల్-12వ సీజన్ మార్చిలోనే..

ఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2018 (ఐపీఎల్ ) సంబరం అయిపోయింది. కానీ, ప్రేక్షకులు మాత్రం అప్పుడే వచ్చే ఐపీఎల్ గురించి చర్చలు మొదలుపెట్టారు. ఈసారి ఐపీఎల్-12వ సీజన్ ముందుగానే జరుగుతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే అభిమానులు ఎంతగానో ఎదురుచూసే వరల్డ్ కప్ కూడా 2019లోనే జరగనుంది. వచ్చే ఏడాది వరల్డ్ కప్‌తో పాటు.. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మార్చిలోనే ఐపీఎల్‌ను నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది.

ఇంగ్లాండ్ వేదికగా వరల్డ్ కప్ మే 30 నుంచి ప్రారంభమవుతుంది. ఇండియా ప్లేయర్స్ నిబంధనల ప్రకారం ఒక టోర్నీ అయిపోయినత తర్వాత మరో టోర్నీలో మ్యాచ్ ఆడటానికి కనీసం 15 రోజుల విరామం ఉండాలి. దీనిలో భాగంగానే ఐపీఎల్-12వ సీజన్ త్వరగానే నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇంగ్లాండ్‌లోని వేల్స్ వేదికగా 2019 మే 30 నుంచి జూలై 14 వరకు వరల్డ్ కప్ జరగనుంది. అయితే ప్రతి సంవత్సరం ఐపీఎల్ ఏప్రిల్ మొదటి లేదా రెండో వారంలో ప్రారంభమై మే నెల చివరి వారంలో ముగుస్తుంది.

కానీ, ఈసారి మాత్రం ఐపీఎల్ మే మూడో వారంలోనే ముగించాలి. అలా అయితేనే ఇండియన్ ప్లేయర్స్‌కు వరల్డ్ కప్‌లో ఆడేందుకు 15 రోజుల గ్యాప్ లభిస్తుంది. ఈ విధంగా చూస్తే 2019లో మార్చి 29న ఐపీఎల్ -12వ సీజన్ ప్రారంభమతుందని సమాచారం. అంతేకాక ఐపీఎల్-12ను విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఎలక్షన్ సమయంలో మ్యాచ్‌లు నిర్వహిస్తే భద్రత కష్టమవతుంది. గతంలో కూడా 2009లో ఎన్నికల సమయంలో ఐపీఎల్‌ను సౌతాఫ్రికాలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఐపీఎల్-11వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కప్ కైవసం చేసుకున్న విషయం విదితమే.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# అన్ని కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

యానం : పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాకోర్సులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎఎంఎస్ కోర్సులకు జూన్ 6 నుండి 15వ తేదీ వరకు అలాగే ఎంటెక్, ఎంసిఎ, ఎంబిఎ, ఎంఎస్‌సీ, ఎంఎిఎస్‌సి, ఎంఫిల్, ఎంఫార్మ పలు కోర్సులకు ఈ నెల 20 నుండి 29 వరకు, విఎిఎస్, బిటిఎస్, నర్సింగ్ కోర్సులకు ఈ నెల 6 నుండి 15 వరకు , హెూటల్‌మేనేజ్‌మెంట్‌కు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కోర్సులకు మే 30 నుండి జూన్ 11 వరకు ఆన్‌లైన్ ద్వారా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిప్లమా కోర్సులకు 30 నుండి 11 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేరుగా కౌన్సిలింగ్‌కు హాజరు కాకుండా ఆన్‌లైన్‌లోనే ఆయా కోర్సులలోని సబ్జెక్టులకు రూ. 1000లు, 500 రూపాయలు ఫీజులు ఆన్‌లైన్ నెట్‌బ్యాంక్ ద్వారా చెల్లించవచ్చునన్నారు. అభ్యుర్థులకు పూర్తివివరాల కొరకు విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్, సూపరింటెండ్ పి. సూర్యనారాయణ, విక్‌నెట్ అధికారి శ్యామలరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల కేంద్రం ప్రారంభం



యానాం : దరియాలతిప్ప, అడవిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్‌లలో విద్యుత్ శాఖ ఏర్పాటుచేసిన విద్యుత్ చెల్లింపుల కేంద్రాన్ని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. దరియాలతిప్ప, దుమ్మేటివారి పేట, సీతారాం నగర్, గిరియంపేట సావిత్రినగర్, విద్యుత్ వినియోగదారులు ఇక నుండి యానాం విద్యుత్ శాఖలో బిల్లులు చెల్లించకుండా నేరుగా ఈ కేంద్రలో చెల్లించుకోవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని మంత్రి మల్లాడి అన్నారు. ఎన్నోళ్ళుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా అన్ని సదుపాయాలతో నేటికి అయ్యిందన్నారు. ప్రజలకు దగ్గరగా సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ప్రజాపనులశాఖ ఇఇ రాందాసు, విద్యుత్ శాఖ ఎఇ టి. వీరరాఘవరావు, జెఇ ఎం. విఎిఎస్‌ఎన్ మూర్తి, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి రద్దీకి తగ్గట్టు విశాఖ ఆర్టీసీ సేవలు – రూ 50 లక్షల ఆదాయం

విశాఖపట్నం: వేసవి సెలవుల రద్దీకి అనుగుణంగా విశాఖపట్నం నుంచి వివిధ గమ్య స్థానాలకు వెళ్లే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండేలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ అధిక బస్సులను నడిపినట్టు విశాఖపట్నం ప్రాంతీయ మేనేజర్ సుధీష్ కుమార్ తెలియచేసారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రయాణీకుల నుంచి సానుకూల స్పందన లభించినట్టు తెలిపారు. విశాఖ పట్నం నుంచి హైదరాబాద్ కు 32 సర్వీసులు, నరసాపురం కు 17 సర్వీసులు, విజయవాడకు 78 సర్వీసులు నడిపినట్టు వివరించారు. వీటి సేవలకు గాను 50 లక్షల రూపాయల ఆదాయంతో పాటు 95 ఆక్యుపెన్సీ రేషియో కూడా సాధించినట్టు చెప్పారు. అదే విధం గా తిరుగు ప్రయాణం లో భాగం గా జూన్ నెల లో వేసవి సెలవుల రద్దీ, వివాహాల రద్దీకి తగినట్టుగా విశాఖపట్నం నుంచి విజయవాడ కు 30 సర్వీసులు, అమలాపురం కు 20 సర్వీసులు, నరసాపురం కు 10 సర్వీసులు, హైదరాబాద్ కు 40 సర్వీసులు నడిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఈ అదనపు సర్వీసులను విజయవంతం చేసి పూర్తిగా సద్వినియోగం చేసుకున్న ప్రయాణీకులకు, ప్రయాణీకులను ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చిన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు.

# నిరుద్యోగ యువతకు తెదేపా ప్రభుత్వ చేయూత

## జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ

అమలాపురం : రాష్ట్రంలో నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన వారికి నిరుద్యోగ భృతిని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తూర్పుగోదావరి జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతిని ప్రకటించడం పట్ల శుక్రవారం నాడు వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుయువత కార్యకర్తలు మిఠాయిలు పంచి వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి చెల్లింపుతో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చినట్లైందని అన్నారు. నెలకు వెయ్యి రూపాయల నిరుద్యోగ భృతి యువతకు చేయూతగా నిలుస్తుందని అన్నారు. ఈ తరహాలో నిరుద్యోగ భృతిని అమలు చేయడం దేశంలోనే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో గతంలో నిరుద్యోగ భృతి అమలు చేసినప్పటికీ ఆయా రాష్ట్రాల్లో నెలకు రూ. 120, రూ. 200, రూ. 500 చొప్పునే ఇచ్చారని, అది కూడా ఆరు నెలల్లోనే ఆ పథకాన్ని రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు. మన రాష్ట్రంలో మాత్రం 22 నుండి 35 ఏళ్ళ మధ్య వయసు కలిగి, డిగ్రీ. తత్సమాన విద్యార్హత కలిగి ఉన్న నిరుద్యోగ యువతకు రూ. వెయ్యి చెల్లించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఆయన వివరించారు. పేదలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. సుమారు 10 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా కాగా, ఎంత మంది అర్హులు ఉంటే అందరికీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ఒకే కుటుంబానికి ఒక్కరికే నిరుద్యోగ భృతి అనే పరిమితి కూడా లేదని, ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు అర్హులున్నా నిరుద్యోగ భృతి లభిస్తుందని చెప్పారు. నిరుద్యోగ భృతి కోసం ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందిస్తున్నారని, ప్రభుత్వ ప్రతిపాదనలపై ప్రజల నుండి స్పందనలు, సూచనలు తీసుకున్నాక, వచ్చే మంత్రివర్గ సమావేశంలో వాటిపై చర్చించి తుది విధానం ఖరారు చేస్తారని చెప్పారు. నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు వారికి నైపుణ్య శిక్షణ కూడా ఇస్తారన్నారు. సమాజానికి ఉపయోగపడేలా, విజ్ఞాన సమూహంలా యువతను తీర్చిదిద్దనున్నట్లు వెంకటరమణ తెలిపారు. నిరుద్యోగ భృతికి తోడు యువతను కొన్ని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించుకుని దానికి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నిరుద్యోగ భృతిని ప్రతి నెల నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో వేస్తారని, రాష్ట్రంలో ఎక్కడి నుండైనా భృతిని తీసుకోవచ్చునని, బయోమెట్రిక్‌ను అనుసంధానం చేస్తారని, ఈ పథకం కింద ఏడాదికి రూ.1200 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పాలనలో యువత ఎదుర్కొంటున్న కష్టాలను గమనించి నిరుద్యోగ భృతి హామీని చంద్రబాబు ప్రకటించారని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతిని చెల్లించేందుకు చంద్రబాబు ముందుకు రావడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ ద్వారా లక్షలాది మంది యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు.

# ఇసుక ర్యాంపులు నిలిపివేత

తాళ్లరేవు : మండలంలోని గోవలంక, పిల్లలంక గ్రామాలలో నిర్విహిస్తున్న ఇసుక ర్యాంపులను నిలిపివేస్తున్నట్లు తాహశిల్దారు లోధాజోసఫ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్ర ఆదేశాల మేరకు ఇటివల ఇసుక తవ్వకాల ప్రాంతాలను పరిశీలించి అధికారుల నివేదిక ఆదారంగా ఇసుక ర్యాంపులకు తాళం వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారులనుంచి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఇసుక త్వకాల కార్యకలాపాలు నిలిపి వేయాలని నిర్వాహకులకు లిఖితపూర్వకంగా తెలియజేసామన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లు, నావలను సీజ్‌చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు దివ్యభారతి, ఆర్ఐ కె. కేశవవర్మ, విఆర్‌వో రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే రద్దు చేయాలి

విశాఖపట్నం: ఇప్పటికే పెట్రోల్, డిజిల్ ధరలతో సతమతమౌతున్న సామాన్యుడికి వంట గ్యాస్ ధర రూపంతో మరో గండం ఎదురైంది. పెట్రోల్, డిజిల్ ధరలు భారీగా పెంచటమే కాకుండా ఇంతటితో ఆగకుండా ఇప్పుడు గ్యాస్ సిలీండర్ ధరలు కూడా పెంచేసింది. సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.2.34/లు. సబ్సిడీయేతర సిలిండర్‌పై 48 రూపాయలు పెంచింది. గత 16 రోజులుగా మోడీ & కో ఆయిల్ కంపెనీలు పెట్రోల్ ధరలు పెంచటంతో ఇప్పటికే దేశ ప్రజలు కోపంగా వున్నారు. ధరలు భారంతో సతమతమౌతున్నారు. వాటిని నియంత్రించటానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు గ్యాస్ ధరలు పెరగటంతో ప్రజలపై తీవ్రమైన భారం పడనుండి. వంట గ్యాస్ ధరలు పెరగబోవని, రూ.100 రూపాయలు తగ్గే అవకాశం వుందని పెట్రోలియం, సహజవనరులశాఖ మంత్రిత్వశాఖ ప్రకటించిన నెలరోజులకే చమురు సంస్థలు ధరలు పెంచేశాయి. చమురు సంస్థలే పూర్తిగా గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలు నిర్ణయించే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం నియంత్రణ ఎత్తివేసింది. మరోవైపు బడా పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు రాయితీలిస్తూ దేశ ప్రజలపై భారాలు వేస్తుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం, ఆయిల్ సంస్థలు పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# దీక్షల పేరిట ప్రజా డబ్బు వృధా

కాకినాడ: దీక్షల పేరిట ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు ఆరోపించారు జనసేన బీజేపీ పొత్తు విషయం కాలమే నిర్ణయిస్తుందని వేదంత ధోరణీలో చెప్పారు ఏపీలో బీజేపీ అధికారంలోకి వస్తే ఆద్యాత్మిక విషయాలను రాజకీయాలకు అతీతంగా ఆలోచించే వ్యవస్థను తీసుకొస్తామన్నారు వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందన్నారు

# ఖరీఫ్ పంటకు గోదావరి జలాలు

కాకినాడ: ధవళేశ్వరం పరిధిలో గోదావరి బ్యారేజ్ నుంచి పశ్చిమ మధ్య తూర్పు డెల్టాల పరిధిలో పంటపొలాలకు ఖరీఫ్ నీటిని శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులు విడుదల చేసారు. ఈ సందర్భంగా సీఈ వి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలో మూడు డెల్టాల పరిధిలో 8.96లక్షల ఎకరాలకు సాంగ్7నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఈ కృష్ణరావు మాట్లాడుతూ ఈ నీరు సెప్టెంబర్30 వరకు విడుదల చేస్తామన్నారు ఇప్పటికే డెల్టా ఆధునికీకరణ పనులు 40 నుంచి 50 శాతం మేరకు పూర్తి చేశామని మిగిలిన వాటిని అవకాశాన్ని బట్టి పూర్తి చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు తెలిపారు.

# ఋణాలకే కాకుండా ప్రభుత్వ రాయితీలు కూడా పొందవచ్చును

ఆలమూరు : కౌలు రైతు పత్రాలు ద్వారా ఋణాలే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే పలు రాయితీలు కూడా రైతులు పొందవచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.కె.వి. చౌదరి అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశపు హాలులో కౌలు రైతుల ఋణమేళాకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.డి.ఏ. చౌదరి మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హులైన కౌలు రైతులందరికీ ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సహకార సంఘాలు ద్వారా నాబార్డు సహకారంతో త్వరలో సాగునేస్తం పథకం అమలు కాబోతుందని అన్నారు. తహశీల్దార్ కె.పద్మావతి మాట్లాడుతూ సొంత రైతులు సమస్యలు ఏమీ సృష్టించకుండా కౌలు రైతులకు కార్డులు ఇవ్వడానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్.రమేష్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, విఆర్వోలు, సొసైటీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణాధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నివాసుల మధ్య మద్యం షాపులు వద్దు



ఆలమూరు : మండల పరిధి చెముడులంక గ్రామం వద్ద జాతీయ రహదారిని చేర్చి రెండు మద్యం షాపులు ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలలు, నివాసులు వుండే ఆ ప్రాంతంలో బ్రాందీ షాపులు ఏర్పాటు చేయడం వలన మహిళలుకు, విద్యార్థులుకు ఇబ్బందులు కలుగుతాయని, అక్కడ బ్రాందీ షాపులు ఏర్పాటు చేయకుండా నిలుపుదల చేయాలని నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 50మంది మహిళలు శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో తంగిడిమిళ్లి విజయలక్ష్మి, గుర్రపు భవానీ, సాకా అన్నవరం, ఆవాల సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# విడియో కాన్ఫిరెన్స్ ప్రత్యేక భవనాన్ని ప్రారంభించిన సిఎం




యానాం : పుదుచ్చేరి అసెంబ్లీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన విడియో కాన్ఫిరెన్స్ భవన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి వి. నారాయణసామి లాంఛనంగా ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం అసెంబ్లీ స్పీకర్ వి. వైద్యలింగం, చీఫ్ సెక్రటరీ మనోజ్ ఫరిదా సమక్షంలో నూతన భవన ప్రారంభంతో పాటు నూతన విడియోకాన్ఫిరెన్స్ సమావేశపు హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం పరిపాలనాదికారులతో సమావేశంఅయ్యి ఆయా అంశాలపై మాట్లాడారు. ఇప్పటి వరకు సిఎిఎస్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌లు విడియో కాన్ఫిరెన్స్ ద్వారా మాట్లాడటం జరిగేదని ఇకనుంచి విడియో కాన్ఫిరెన్స్ ద్వారా నేరుగా అందరితో మాట్లాడే అవకాశం కలగనుంది. యానాం పరిపాలనాదికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుతో సిఎం పలు అంశాలపై మాట్లాడారు.

# కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం సహకరించాలి



పెద్దాపురం : భవన నిర్మాణ కారిమకుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించాలని పెద్దాపురం పట్టణ తాపీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యాక్షులు అయిన పెంటకోట సత్తిబాబు అన్నారు. ప్రతినెల 1వ తేదీన జరిగే సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెటడం జరుగుతుందని దానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించి పథకాలు కార్మికులకు అందేవిధంగా చూడాలన్నారు. సన్నీడి సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం 'నేక్' నేషనల్ అకాడమీ ఆన్ కనస్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 6 నుండి 15 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని 18 నుండి 45 సంవత్సరంలోపు ఆందరు అర్హులని తెలిపారు. శిక్షణ తరువాత సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా సెక్రటరీ టి.మధు మాట్లాడుతూ ఈ నెల7వ తేదీన ప్రత్యేక హొదా సాధనపై పట్టణంలో ప్రచారం నిర్వహించనున్నట్లు దానికీ కార్మికులందరూ హాజరుకావాలన్నారు. సమావేశంలో యూనియన్ సెక్రటరీ నీలంసెటి శ్రీను, ట్రెజరర్ యర్రా రామకృష్ణ, నక్కా కిశోర్ 400 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఉక్కు రిటైర్డ్ ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేసిన ఉక్కు డైరెక్టర్



పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహించి ఏప్రిల్, మే నెలలో ఉద్యోగ విరమణ చేసిన 56మంది ఉక్కు ఉద్యోగులకు ఉక్కు త్రిఫ్టు సొసైటీ పాలకవర్గం జ్ఞాపికలను అందజేసింది. ఉక్కునగరంలో ఐసిడబ్యూఏఐ భవన్‌లో శుక్రవారం ఉక్కు త్రిఫ్టు సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉక్కు డైరెక్టర్ (ఫైనాన్స్) వి.వి.వేణుగోపాల్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్ఞాపికలను పదవీ విరమణ చేసిన ఉక్కు ఉద్యోగులకు అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు త్రిఫ్టు సొసైటీ పాలకవర్గం సొసైటీ సభ్యుల సంక్షేమం కోసం పాటు పడుతూనే ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిఫ్టు సొసైటీ ఉపాధ్యక్షులు ఎస్.సత్యన్నారాయణ, కార్యదర్శి వి.డి.వి.పూర్ణచందర్‌రావు, కోశాధికారి ఎన్.వి.బి.రామశర్మ, ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె.అయోద్యరామ్, సిఐటియు నాయకులు ఎన్.రామారావు, డైరెక్టర్లు ఏ.వి.ఎస్ సత్యన్నారాయణ, నగిరెడ్డి సత్యన్నారాయణ, వై.వైకుంఠరావు, జి.వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న భూసార పరిరక్షణ పథకం కార్డులు పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామపంచాయతీలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగు పంటల సాగు,ఎరువుల వినియోగం తెలియజేసే భూసార విశ్లేషణ కార్డులను శుక్రవారం గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాణి మరియు పంచాయతీ సెక్రటరీ బి.రామ్ శ్రీనివాస్ గార్ల ఆద్వర్యంలో రైతులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా రాజాల.గంగాభవాణి మాట్లాడుతూ ఈ భూసార పరిరక్షణ పథకం కార్డుల ద్వారా రైతుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకొనే అవకాశం ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజాల.చిట్టిబాబు,టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు,కర్రి.చిన్న తదితరులు పాల్గొన్నారు.